వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 21 జనవరి 2024

## ఆక్రమణను అడ్డుకున్న అధికారులు

**గాలివీడు, జనవరి 20(ప్రభాతవార్త):**



ఆక్రమణకు గురౌతున్న ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నట్లు ఆర్ఐ బాలాజీ పేర్కొన్నారు. ఆయన కథనం మేరకు మండలంలోని గోరాన్‌చెరువు కరిమిరెడ్డిగారిపల్లె వద్ద గోపనపల్లె మార్గం ప్రభుత్వ పాఠశాల పక్కనే ఉన్న సర్వే నెంబర్ 1762లో గల 90 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకునేందుకు కొందరు స్థానికులు చదును చేసి షెడ్డు నిర్మాణంతో పాటు మామిడి మొక్కలు నాటే ప్రయత్నం చేశారన్నారు. వెంటనే సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు ఆక్రమిత భూమిని పరిశీలించి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక వీఆర్ఓ, సర్వేయర్ ఉన్నారు.

## మందరం ఇసుక క్వారీలో అక్రమ వసూళ్లు

### ఓ టిప్పర్‌కు 1500 అదనంగా వసూళ్లపై వాగ్వాదం

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**

రాజంపేట మండలం మంద రం ఇసుక క్వారీలో సిబ్బంది చేతి వాటం ప్రదర్శిస్తున్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికా రికంగా ఇచ్చే రసీదుతో పాటు అద నంగా వసూళ్లు చేస్తుండడంతో శని వారం టిప్పర్ డ్రైవర్‌లు ఘర్షణకు దిగారు. దీనికితోడు డ్రైవర్లు ఇసుకను అన్‌లోడు చేసిన తర్వాత అదనంగా సొమ్ము అడుగుతుండడంతో గృహ యజమానులు మండిపడుతున్నారు. ఈ విషయం బయటకు పొక్కింది. రసీదు లోనే 18 టన్నుల ఇసుక ధర 8550 రూపాయలు కాగా 10 వేలు అడుగు తున్నారు. అదనంగా 15 వందలు ఎందుకు ఇవ్వాలని ఇతర డ్రైవర్లు నిలదీస్తే మీకు దిక్కున్న చోట చెప్పుకోండి అంటూ ఎదురు దాడికి దిగుతున్నారు. ఇష్ట ముంటే క్వారీకి రా.. లేదంటే పో అంటూ దబాయి స్తున్నారు. ఈ అక్రమ వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వెల్లు వెత్తు తున్నాయి. మైనింగ్ అధికారులు అక్రమ వసూళ్లపై తెలిసినా గుత్తేదారుల బెదిరింపులకు భయపడుతున్నారని డ్రైవర్లు వాపోతున్నారు. రసీదులోనే కింది భాగంలో 1500 ఎక్స్‌ట్రా అని రాసివ్వడం గమనార్హం. ఇకనైనా జిల్లా అధికార యంత్రాంగం మందరం క్వారీలో అక్రమ వసూళ్లపై కఠినచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

### గోడేరు వంకపై

## ఇప్పటికీ నిర్మాణం కాని వంతెనలు





**మైదుకూరు రూరల్,జనవరి 20,ప్రభాతవార్త,**

మైదుకూరు మండలంలోని ఏకర్లపాలెం,సుగాలి తాండ, నల్లపురెడ్డిపల్లె, లెక్కల వారి పల్లె,జంగంపల్లె,భోంచెన్ పల్లె,తదితర గ్రామాల ప్రజలు,అన్ని వర్గాల ప్రజలు,వ్యాపార,పంట రవాణా,అనేక అవసరాల కోసం గోడేరు వంక దాటుకొని వనిపెంట,మైదుకూరు, అవసరాల నిమిత్తం వంక దాటుకొని రావాలి. ప్రజల ఈ దారిలో ఎక్కడ హెచ్చ రిక బోర్డులు,వంక మీద ప్రయాణం చేసేటప్పుడు రక్షణ గోడ ఎక్కడ ఏర్పాటు చేయక పోవడం. రైతులపై ప్రభుత్వాలు, నాయకులు, పరిపాలించే ప్రభు త్వాలు పట్టించుకోక పోవడం బాధాకరం. స్వతంత్రం వచ్చి చాలా సంవత్సారాలు దాటిన ఇప్పటికీ చిన్నపాటి వంతెనలు నిర్మాణాలు కొన్ని చోట్ల జరగలేదు. గోడేరు వంక అనేక గ్రామాలు దాటి మైదుకూరు ఎర్ర చెరువుకు నీరు తెస్తుంది.ఈ గోడేరు వంక అనేక గ్రామాల మధ్యలో చాలా చోట్ల ప్రజలు ఈ గోడేరు వంక దాటుకొని వనిపెంట,మైదుకూరు ఇతర పట్టణాలకు వ్యవసాయంలో పండిన పంటలు రవాణా,అనేక అవసరాల నిమిత్తం కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడ్డడం జరుగుతుంది. అదే ఒక రైతు వ్యవసాయం పండించి ఎక్కడో అడవి నుండి వంకలు వాగులు దాటుకొని వస్తూ ఆయా ప్రయాసపడి బతుకు తెరువు సాగిస్తున్నాడు. అలాంటి వారికోసం లక్షల్లో పెట్టి రవాణా సౌకర్యాలు కల్పించలేరా అని ప్రజలు అడుగుతున్నారు వీటికి ఏమని సమాధానం చెబుతారు.

ఇప్పటికైనా అనేక గ్రామాలకు రవాణా సౌకర్యం లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు.వీటిని ప్రభుత్వాలు అధికారులు స్థానిక పాలకులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చిన్న చిన్న పట్టణాలను అభివృద్ధి చేయడంలో ఉన్న శ్రద్ధ పల్లెల వైపు ఆ శ్రద్ధ కొంతైనా చూపమని రైతు బిడ్డలు ప్రభుత్వాలని వేడుకుంటున్నారు. ఈ సమస్య ఇక్కడే ఏద్దడుగు కనుము నుండి గోడేరు వంక మొదలుకొని ముదిరెడ్డి పల్లె,సుగాలి తాండా, తిప్పిరెడ్డిపల్లె, టీకొత్తపల్లె,ముసల్ నాయని పల్లె, ఆదిరెడ్డి పల్లె, వనిపెంట ఏరియా రైతుల వ్యవసాయ పొలాల లోకి వెళ్లాలంటే ప్రతి పల్లెలో ఈ వంక దాటుకొని వ్యవసాయం చేయాల్సిన పరిస్థితులు వంక మీద చిన్న వంతెనలు నిర్మించి ఇప్పటికైనా ఇంత ప్రాచుర్యం ఉన్న గోడేరు వంకకు అభివృద్ధి పరిచి వర్షాకాలంలో అనేక గ్రామాలకు వర్షధార నీటిని అందించే ఈ వంకకు వెడల్పు చేసి మైదుకూరు ఎర్ర చెరువు వరకు నీరు అందేలా ఏర్పాటు చేస్తే అనేక గ్రామాలకు తాగునీటి అవసరాలు వ్యవసాయానికి నీటి సమస్యను తీర్చడమే కాక తాగునీటి సమస్య కూడా ఎద్దడుగు కనుము అడవి ప్రాంతాల నుండి వచ్చే వర్షపు నీరు ఎక్కడ నిలిచిపోకుండా అన్ని గ్రామాల వ్యవసాయ పంట పొలాలకు బోర్లకు పుష్కలంగా నీరు అందించగలదు.ఇప్పటికైనా అధికారులు పాలకులు ప్రభుత్వాలు ఆలోచించి గోడేరు వంకను అభివృద్ధి చేసి ఆక్రమణల బారి నుండి కాపాడి రాబోవు తరాలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు,రైతులు వేడుకుంటున్నారు.

## వైఎస్ఆర్ ఆశయాల కోసమే కాంగ్రెస్‌లో చేరా

### కాంగ్రెస్ సిద్ధాంతాలు వైఎస్ఆర్‌కు ప్రాణంతో సమానం

### రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే వైఎస్ఆర్ ఆశయం

### ఆయన ఆశయాల కోసం చివరి దాకా పోరాడుతా : వై.యస్. షర్మిల



తండ్రి సమాధి వద్ద నివాళి అర్పిస్తున్న వై.యస్. షర్మిల



కాంగ్రెస్ పెద్దలతో వై.యస్. షర్మిల

**పులివెందుల / వేంపల్లి జనవరి 20, ప్రభాతవార్త**

దివంగత నేత వైఎస్ఆర్ ఆశయాల కోసం చివరిదాకా పోరాడతానని, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలంటే వైఎస్ఆర్‌కు ప్రాణంతో సమానమని అందుకే వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వైఎస్ షర్మిల అన్నారు. శనివారం సాయంత్రం ఇడుపులపాయకు చేరుకుని వైఎస్ఆర్ ఘాట్ వద్ద వైఎస్ఆర్ సమాధిపై కాంగ్రెస్ పార్టీ కండువా ఉంచి ఆమె నివాళులర్పించారు. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ఆదివారం ఆమె బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో తన తండ్రి వైఎస్ఆర్ ఆశీర్వాదాలు తీసుకోవడం కోసం విజయవాడ నుండి మాజీ రాజ్యసభ సభ్యులు కెవిపి రామచంద్రరావు, మాజీమంత్రి రఘు వీరారెడ్డితో కలిసి కడపకు వచ్చారు. అక్కడి నుండి రోడ్డు మార్గాన భారీ కాన్వాయ్‌తో ఇడుపులపాయకు చేరుకున్నారు. దారి పొడవునా ఆమెకు ఘన స్వాగతం లభించింది. తన తండ్రి సమాధిపై కాంగ్రెస్ పార్టీ కండువా ఉంచి నివాళులర్పించిన అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆశయాల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరానని, రాష్ట్రంలో రాజ్యాంగానికి ఏ మాత్రం గౌరవం లేకుండా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాల కోసం వైఎస్ఆర్ ఎంత దూరమైనా వెళ్లేవారన్నారు. ఇవాళ దేశంలో సెక్యులరిజం అనే పదానికి అర్థం లేకుండా పోయిందన్నారు. ప్రజారంజక పాలన అనేదే లేకుండా నియంతృత్వ విధానాలు చోటుచేసుకున్నాయని ఆమె అన్నారు. మళ్లీ సెక్యులరిజం, సమానత్వం నెలకొనాల్సిన అవసరం వచ్చిందని, దేశానికి మంచి జరగాలంటే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. వైఎస్ఆర్ కోరుకున్నట్లు రాహుల్‌గాంధీని ప్రధానిని చేసే వరకు పోరాటాన్ని ఆపనని షర్మిల అన్నారు. అనంతరం మాజీమంత్రి అహ్మదుల్లాను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు. మాజీమంత్రి రఘువీరారెడ్డి మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ఆర్ వెంట ఉంటూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించామన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలయ్యేలా చూశామని, మళ్లీ ఆ మహానేత తనయురాలు వైఎస్ షర్మిలకు ఏపీలో కాంగ్రెస్ పార్టీ పగ్గాలు ఇచ్చి రాష్ట్రంలో పునర్ వైభవం తీసుకువచ్చేందుకు ఆమె వెంట నడుస్తామన్నారు. అనంతరం మాజీ రాజ్య సభ సభ్యులు కెవిపి రామచంద్రరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కుటుంబం, మా కుటుంబం వేరు కాదని, నాకు కూతురైనా కోడలైనా షర్మిలనే అన్నారు. వైఎస్ఆర్ కు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలంటే ప్రాణంతో సమానంగా చూసేవారన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలన్నదే ఆయన కల అన్నారు. ఆయన కలలను నెరవేర్చేందుకే నేడు వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిందని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ షర్మిల క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, మళ్లీ కాంగ్రెస్ పార్టీ బలపడడటం ఖాయమన్నారు. మాజీమంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోకి వైఎస్ఆర్ తనయురాలు షర్మిల రావడం ఆనందించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతమై షర్మిల అధినాయకత్వంలో రాజన్న పాలన రావడం ఖాయమన్నారు. అనంతరం వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అక్కడ నుండి ఇడుపులపాయలోని గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం ఉదయం విజయవాడకు బయలుదేరి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా షర్మిల బాధ్యతలు చేపట్టనున్నారు. వైఎస్ఆర్ అభిమానులు కడప విమానాశ్రయం వద్ద, వేంపల్లె నుండి ఇడుపులపాయ వరకు వైఎస్ షర్మిలకు ఘన స్వాగతం పలుకుతూ జై వైఎస్ఆర్, జై షర్మిల అంటూ నినాదాలు చేస్తూ స్వాగతం పలికారు. వైఎస్ఆర్ ఘాట్ పరిసర ప్రాంతాలన్నీ వైఎస్ఆర్ అభిమానులతో కిక్కిరిసిపోయింది. రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డి, బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, షేక్ మస్తాన్‌వలి, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి, కదిరి కాంగ్రెస్ నాయకులు శావ్వాజ్, రాయచోటి, బద్వేలు ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



మీడియాతో వై.యస్. షర్మిల

## కొండల్ని కొల్లగొడుతున్నారు

### మాయమవుతున్న గుట్టలు ... ప్రభుత్వ ఆదాయానికి గండి





**రాయచోటి, జనవరి 20, ప్రభాత వార్త :**

పుడమి తల్లి గుండెలపై ఆధునిక యంత్రాలతో అక్రమార్కులు చిల్లులు వేస్తున్నారు. ప్రకృతి సంపదన కొల్లగొడుతున్నారు. వందల ఏళ్ల నాటి విలువైన చరిత్ర కలిగిన గుట్టలు కొండలు మట్టి గుట్టలు మాయమవుతున్నాయి. పచ్చటి ప్రకృతి వనరులు అక్రమార్కులు చేతుల్లో కరిగిపోతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇంత దారుణానికి వడిగడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. తప్ప చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా సర్కార్‌కు రావాల్సిన ధనం అక్రమార్కుల జేబుల్లోకి వెళ్తుంది. అనుమతులు జాంతానై మాకు అధికారులు నాయకుల అండదండలు ఉన్నాయి అంటూ ప్రభుత్వ ప్రైవేటు భూములు, గుట్టలు, చెరువులు ఉన్నాయి అంటూనే నిబంధనలకు విరుద్ధంగా రాత్రి సమయాల్లో సెలవు దినాలలో జెసిబిలతో తొవ్వుతూ టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదు. గ్రానైట్ కంకర క్వారీల మాదిరిగానే మొరం తవ్వకాలు కూడా గనుల శాఖ నుండి అనుమతులు తీసుకోవాలి. పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొని మాత్రమే అనుమతులు మంజూరు చేస్తారు. ప్రభుత్వ భూములు అయినా పట్టా భూములైనా నిబంధనలకు అనుగుణంగానే అనుమతులు ఉంటాయి. రాయచోటి నియోజకవర్గంలో యండపల్లి, వండాడి, చిట్లూరు, గోపగుడిపల్లె, గువ్వలచెరువు, మద్దిరేవుల, కోనంపేట గ్రామాలలో మట్టి తవ్వకాలు గుట్ట నుంచి కొండలను పిండి చేస్తూ రాళ్లను తరలిస్తున్నారు. రోజు రోజుకూ విస్తరిస్తున్న వెంచర్లు ఒక వైపు, ఇళ్ల కట్టడాలకు రాళ్లు మట్టి తరలిస్తూ అక్రమార్కులు కోట్లు గడిస్తున్నారు. రహదారులు ప్రభుత్వ భవన నిర్మాణాలు చెరువు కట్ట పనులు మట్టి పనులు, ఫార్మేషన్ రోడ్డు వేసేందుకు గ్రావెల్ అవసరం, వీటి పేరున కొందరు అక్రమార్కులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారు. ప్రభుత్వ భూములతో పాటు ప్రైవేటు భూములు అహ్లాదంగా కనువిందు చేసే కొండలు గుట్టలు, తవ్వేస్తున్నారు. గ్రావెల్ తవ్వకాలతో ఏళ్లనాటి కొండలు, గుట్టలు మాయం అవుతున్నాయి. ఇలా రాయచోటి పట్టణానికి ప్రతినిత్యం వందల టిప్పర్లు మొరం తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో గండి కొడుతున్నారు. గ్రావెల్ విక్రయాలకు అలవాటు పడిన కొందరు అక్రమార్కులు అదేపనిగా దందా కొనసాగిస్తున్నారు. వాస్తవానికి గ్రామాలలో ఉన్న ఖనిజ సంపద కాపాడాల్సిన అధికారుల కనుసన్నల్లోనే గ్రావెల్ అక్రమార్కుల పరం అవుతుంది.

**అనుమతులు ఇలా తీసుకోవాలి...**

ప్రభుత్వ, ప్రైవేటు భూముల్లో గ్రావెల్ తవ్వకాలు చేపడితే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. తవ్వకాలకు ముందుగా గనులు భూగర్భ శాఖ జిల్లా కార్యాలయంలో అనుమతి పొందాలి. ఇవి రెండు రకాలుగా ఉన్నాయి. స్థానికంగా ఇళ్ల నిర్మాణాలకు తక్కువ మొత్తంలో అవసరం ఉన్న తవ్వకాలను తహశీల్దార్ నుండి నిరభ్యంతర పత్రం తీసుకోవాలి. అనంతరం మీ సేవా కేంద్రాల ద్వారా గనులు, భూగర్భ శాఖకు దరఖాస్తు చేసుకోవాలి. ఎక్కువ మొత్తంలో లేదా నెల రోజుల కంటే ఎక్కువగా గ్రావెల్ తవ్వకాలు జరపాలంటే జిల్లా కలెక్టర్ నుండి అనుమతి పొందాలి. ముందు భూగర్భ శాఖ కాలుష్య నియంత్రణ ఆర్డీవో తహశీల్దార్ అనుమతులు తీసుకోవాలి. వారు స్థలానికి వెళ్లి పరిశీలించిన అనంతరం వారి ఆమోదంతో కలెక్టర్‌కు నివేదిక అందజేస్తారు. ప్రైవేటు భూముల్లో అయితే సంబంధిత పట్టాదారుల ఆమోదం కూడా పొందాలి.

**పిండి అవుతున్న కొండలు....**

సంబేపల్లి మండలం రౌతుకుంట పంచాయతీ దిన్నెమీదపల్లె, దేవపట్ల, రాయచోటి రూరల్ మండలం యండపల్లె పంచాయతీల్లో కొండలు రోజు రోజుకూ తరగిపోతున్నాయి. బండలకు నాట్లు పెట్టి పగిలిన తర్వాత కట్రాళ్లు కొట్టించి వ్యాపారులు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. నిత్యం ఈ గ్రామాల నుంచి రాయచోటి పట్టణానికి ట్రాక్టర్లతో పెద్ద ఎత్తున రాళ్లు తరలిస్తున్నారు. దీనికి ఎటువంటి అనుమతులు లేవు. దీంతో ఆయా పంచాయతీల ఆదాయానికి గండి పడుతుంది. వ్యాపారులు లోడ్ కట్రాళ్లు 6000 తీసుకుంటున్నారు. అధికారుల వారి కార్యాలయాల సమీపం నుంచే కట్రాళ్లను తరలుతున్నా పట్టించుకోవడం లేదు. నిత్యం లక్షల వ్యాపారం సాగుతుంది. పేదలు ఇళ్లు కట్టుకోవాలంటే ప్రభుత్వం ఇచ్చే సొమ్ము రాళ్లకే సరిపోతుందని వాపోతున్నారు. ఈ విషయమై ప్రభాతవార్త సంబంధిత అధికారులు వివరణ కోరగా రాళ్లు కొట్టి సొమ్ము చేసుకుంటున్న వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఓటరు జాబితాలో బతికున్నవారిని చంపేశారు

### రాజంపేట, నందలూరు మండలాల్లో అక్రమాలపై క్రిమినల్ కేసులు నమోదు

### 47 మంది బతికుండగానే చనిపోయినట్లు ఆన్‌లైన్‌లో నమోదు

**రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త**

వచ్చే ఎన్నికల్లో అక్రమ పద్ధతుల్లో లబ్ది పొందేందుకు రాజకీయ పక్షాల నేతలు బరి తెగిస్తున్నారు. బతికినవారిని చంపేస్తున్నారు. తమకు ఓట్లు వేయనివారు బతికుండగానే ఓటరు జాబితాలో చంపేశారు. ఎని న్నకల కమిషన్ ఆదేశాలతో ఓటరు వెరిఫికేషన్‌లో జరిగిన అక్రమాలపై రాతపూర్వక ఫిర్యాదులతో ఈ విషయం బయట పడింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్‌పి ఆదేశాలతో రాజంపేట, నందలూరు పోలీసుస్టేషన్లలో క్రిమినల్ కేసులు పోలీసులు నమోదు చేశారు. గుండ్లూరు గ్రామంలోని 117 పోలింగ్ కేంద్రంలో కొందరు ఓటర్లు చనిపోయినట్లుగా ఎన్నికల కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేశారు. దీనిపై ఎన్నికల కమిషన్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రాజంపేట ఎన్నికల అధికారి, రాజంపేట ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, ఆర్‌డిఒ, రాజంపేట తహశిల్దారులు క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. 44 మంది ఓటర్లు బతికే ఉన్నట్లు నిర్ధారించారు. ఈ విధంగా తప్పుడు రిజిస్ట్రేషన్ వారిపై చర్యలు తీసుకోవాలని రాజంపేట తహశిల్దారుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మన్నూరు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా నందలూరు మండలం నల్లతిమ్మాయపల్లె పోలింగ్ కేంద్రం 88లో ముగ్గురు వ్యక్తులు బతికే ఉన్నప్పటికి చనిపోయినట్లు తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై కూడా నందలూరు తహశిల్దారు విచారణ నిర్వహించి బతికే ఉన్నట్లు తేల్చారు. దీనిపై కూడా నందలూరు పోలీసులు క్రిమినల్ కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్‌పి కృష్ణారావు ఆదేశాల మేరకు రాజంపేట డిఎస్‌పి వివిఎన్‌కె చైతన్య పర్యవేక్షణలో 2 కేసులను రాజంపేట రూరల్ సిఐ ఎం.మంజునాథ్‌రెడ్డి విచారణ చేయనున్నారు. ఇలాంటి తప్పుడు రిజిస్ట్రేషన్‌లు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## ప్రతి ఇంటికి సంక్షేమం సీఎం ధ్యేయం

### ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

**పీలేరు, జనవరి 20 ప్రభాతవార్తః**

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగం గా శనివారం ఎమ్మెల్యే పట్టణంలోని సాయిరాం వీధి, కడపరోడ్డు, బండ్లవీధిలలో విస్తతంగా పర్యటించారు. ప్రభుత్వం అందించిన పథకాలు లబ్దిదారులకు వ లంటీర్లు చదివి వినిపించారు. అలాగేస్థానికంగా ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అప్పటికప్పుడే సంబంధిత అదికారులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అభివద్ధి, ప్రస్తుత ప్రభుత్వం చేసిన అభివద్ధిని చూసి ప్రజలు మరోసారి సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కుల మతాలకు అతీతంగా ప్రతి కుటుంబాన్ని ఆర్ధికంగా బలోపేతం చేయాలన్నదే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో



ప్రతిపక్ష తెదేపా నాయకులు ఆచరణకు సాధ్యంకాని ఉచిత హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. వాటిని ప్రజలు నమ్మ వద్దన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాథరెడ్డి, సర్పంచి జీనత్ షఫీ, వైసీపీ యువనాయకులు రాకేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ అధ్యక్షులు డాక్టర్ హబీబ్‌బాసా, స్టాంపుల నరసింహారెడ్డి, దండు జగన్ మోహన్‌రెడ్డి, ఎన్‌వి.చలపతి, ఉదయ్‌కుమార్, మహితా ఆనంద్, సునీల్ రెడ్డి, షాకీర్, మహే శ్వరరెడ్డి, నాగభూషణ పాల్గొన్నారు.

టిడిపిలో తారాస్థాయికి చేరిన విభేదాలు ...2లో

రామాలయాలకు పట్టు వస్త్రాలు పంపిణీ ...2లో

# బాల రాముని ప్రతిష్ట జయప్రదం చేయాలి

## - ఎన్‌డబ్ల్యూఏ రాష్ట్ర కార్యదర్శి డా.పెరుగు ఓబులేసు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 20, ప్రభాతవార్త



ఈనెల 22న అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్టాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్‌డబ్ల్యూఏ రాష్ట్ర కార్యదర్శి డా.పెరుగు ఓబులేసు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న దేశ ప్రజల కల సాకారమైందన్నారు. శ్రీరాముని అక్షింతలను పట్టణంలోని పలు ప్రాంతాల్లోని ప్రజలకు అందజేశారు. శ్రీరామున్ని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో అవినీతి, అధర్మం రూపుమాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో ప్రధాని మోదీ చాణక్య నీతితో హిందువులు సమర్పించుకున్న నిధులతో నేడు అయోధ్యలో భవ్యమైన రామమందిరం రూపుదాల్చిందన్నారు. కార్యక్రమాన్ని దాదాపు వంద దేశాలు లైవ్ టెలీకాస్ట్ చేస్తున్నాయని పేర్కొన్నారు. ఆ రోజు దేశమంతా పండగ వాతావరణం నెలకొన్న సందర్భంగా సెలవు ప్రకటించాలని సీఎం జగన్‌ను కోరుతున్నామన్నారు.

# రాయలసీమ సమగ్రాభివృద్ధి సదస్సును జయప్రదం చేయండి

## ఏవీ రమణ, గంజికుంట నాగరాజు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 20, ప్రభాతవార్త

ఏపీని పాలించిన వారు పాలిం చేవారు రాయలసీమ వాసులైన రాయలసీమ సాగునీటి పరంగా ఉపాధి పరంగా ఆర్థిక పరంగా వెనక బడే ఉందని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షులు ఏవీ రమణ, న్యాయ విద్యార్థి విభాగం నాయకులు గంజి కుంట నాగరాజు రైతు సేవా సమితి ప్రొద్దుటూరు నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల రఘురాముడు అన్నారు. ఇప్పటి వరకు ఏపీని ఉమ్మడిగా ఉన్నప్పుడు కానీ విడిపోయినప్పుడు కానీ సీఎంగా పాలించిన వారు రాయలసీమ వాసులైన రాజ ధాని పేరుతో హైదరాబాదును ప్రస్తుతం సాగునీటి పేరుతో పోలవరాన్ని అలాగే రాష్ట్రం విడిపోయిన తరువాత ప్రస్తుతం పాలించిన పాలించుతున్న సీఎంలు ఒకరు రాజధాని అమరావతి పేరుతో ఖర్చుచేసి కాలం కడుపుతే మరొకరు మూడు రాజధానుల పేరుతో విశాఖపట్నం సంక్షేమ పథకాలకు ఖర్చు చేస్తూ రైతుల సాగునీటి ప్రాజెక్టుల పైన ఉన్న నీటిని వినియోగించుకునేందుకు పంట కాలువ లను నూతన ప్రాజెక్టుల ఏర్పాటుకు నిధులు ఖర్చు చేయకకుండా కాలయాపన చేస్తున్నారని ఇప్పటికైనా రాయలసీమ ప్రజలు, రైతులు ఎక్కడికక్కడ సాగునీటి ప్రాజెక్టులపైన స్పందించి ఉద్యమించకపోతే భవిష్యత్తు తరానికి తాగునీటి కూడా కష్టమవుతుందని వారన్నారు. కార్యక్రమంలో ప్రతాప్, చంద్రుడు, మునిరెడ్డి, శివ శంకర్‌రెడ్డి, ఓబుల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.


# లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 లింగ సున్నితత్వంపై సెన్సిటైజేషన్ ప్రోగ్రాం

కడప లీగల్, జనవరి 20, ప్రభాతవార్త

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచనల మేరకు సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్ శనివారం లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 మరియు లింగ సున్నితత్వం తదితర అంశాలపై సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించడానికి లైంగిక వేధింపులకు సంబంధించిన ఫిర్యాదుల నివారణ పరిష్కారానికి దానికి సంబం ధించిన విషయం కోసం చట్టం, మహిళలు పని చేసే ప్రదేశంలో లైంగిక వేధింపు లకు గురైనప్పుడు పోష్ చట్టం 2013 కింద ఫిర్యాదు చేయవచ్చన్నారు. పోష్ చట్టంలోని సెక్షన్ 3 గురించి వివరించారు. బాధిత మహిళ లేదా ప్రతి వాదిని వేరే ప్రదేశానికి బదిలీ చేయడం, బాధిత మహిళలకు గరిష్టంగా మూడు నెలల వరకు సెలవు మంజూరు, సమాన హక్కులు, 509 ఐపీసీ సెక్షన్ల గురించి వివ రించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రంగస్వామి, దిశ డిప్యూ టీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, బార్ ప్రెసిడెంట్ రాఘవరెడ్డి, శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపల్ సుద ర్శన్‌రెడ్డి, డిస్టిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సుభాష్, సుభాన్, వన్‌స్టాఫ్ సెంటర్ ఏవో అశ్వని, జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ భాస్కర్, జిల్లా పంచాయతీ ఆఫీసర్, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఇంజి నీరింగ్ ఫార్మసీ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు, వైవీయూ ప్రిన్సిపల్ ప్రొఫెసర్లు, వైవీయూ ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ ప్రొఫెసర్లు బసిరెడ్డి, బసవతారక లా కళాశాల అధ్యాపకులు, పారా లీగల్ వాలంటీర్లు, ప్యానల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# బిల్లులందక ఇబ్బందుల్లో కాంట్రాక్టర్లు

ఓబులవారిపల్లె, జనవరి 20, ప్రభాతవార్త



ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు పంచాయతీలోని మినీ ప్రభుత్వ ఆసుపత్రి పనులు పూర్తి కావస్తున్నా బిల్లులు మాత్రం మంజూరు కావడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. అప్పులు చేసి ఆసుపత్రి నిర్మాణం పనులు పూర్తి చేసినా ఇంత వరకు బిల్లులు మంజూరు కాకపోవడం అప్పులు ఆసుపత్రి నిర్మించి ఇబ్బందులు పడుతున్నట్లు కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

పెండ్లిమర్రి, జనవరి 20, ప్రభాతవార్త



కడప-పులివెందుల ప్రధాన రహదారిలో శనివారం రోడ్డు ప్రమాదం జరి గింది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కోరవాండ్లపల్లెకు చెందిన మేకల పార్వతి (42) అనే మహిళ పొలం పనుల నుంచి ఇంటికి వెళ్తుండడంతో మహేంద్రా క్యాంపర్ వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెండ్లి మర్రి పోలీసులు తెలిపారు.

# రహదారి భద్రతా కరపత్రాల ఆవిష్కరణ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 20, ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు ఆర్టీ వో కార్యాలయం నందు రహదారి భద్రతా నియమాలపై కరపత్రాలు, బ్యానర్ల ఆవిష్కరణ జరిగింది. కార్యక్రమంలో ఎంవీఐ నారాయణ నాయక్, ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్, రూరల్ సీఐ రమణారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లికార్జునరెడ్డి, ఆర్‌అండ్‌బీ డీఈ నరసిం హులు, మున్సిపల్ ఇంజినీర్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# మత పెద్దలతో సమావేశమైన సీఐ

పోరుమామిళ్ల , జనవరి20(ప్రభాతవార్త)




ఈ నెల 22వ తేదిన అయో ధ్య రామమందిరంలో రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అన్ని మతాల పెద్దలతో స్తానిక పోలీసు స్టేషన్ ఆవరణలో సీఐ చిరంజీవి ఎస్ఐ మల్లికార్జున రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 22వ తేదిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని ఏవైనా కార్యక్రమాలు నిర్వహించుకునేవారు ఇతరులకు ఇబ్బంది లేకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

# గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలి

## జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

కడప క్రైం, జనవరి 20, ప్రభాతవార్త




రానున్న ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో నిఘా ముమ్మరం చేయాలని ట్రబుల్ మాంగర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ స్పెషల్ బ్రాంచ్ సిబ్బందిని ఆదేశించారు. శనివారం స్థానిక పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి ఎన్నికల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించి వారికి దిశా నిర్దేశం చేశారు. శాంతిభద్రతలకు విఘాతంకలిగే అంశాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఎప్పటి కప్పుడు సమాచారం ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్లు అశోక్‌రెడ్డి, రాజు, జిల్లాలోని ఎస్‌బీ సిబ్బంది పాల్గొన్నారు.

# రూ.30లక్షలు నగదు స్వాధీనం

కడప క్రైం, జనవరి 20, ప్రభాతవార్త



రిమ్స్ సీఐ రామచంద్ర, ఎస్సై నారాయణ తమ సిబ్బందితో శనివారం కడప నగరం పాలకొండలు క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేపట్టారు. కడప నగరం, అక్కాయపల్లెకు చెందిన సయ్యద్ రియాజ్ మహ్మద్ రూ.30లక్షలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఏపీ39ఎఫ్‌జెడ్ 0405 నంబరు గల కారులో తీసుకొని వెళ్తుండగా పట్టుకొని అతని వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.

# గడ్డివామి, పూరిగుడిసె దగ్ధం


దువ్వూరు, జనవరి 20, ప్రభాతవార్త



మండల పరిధిలోని పెద్ద బాకరా పురం గ్రామంలో శనివారం ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగలు తగులుకొని పూరిగుడిసె, గడ్డివామి దగ్ధం కావడంతో సుమారు రూ.8 లక్షలు ఆస్తినష్టం జరిగింది. పెద్ద బాకరాపురం వెంకటయ్యకు చెందిన గుడిసె, గడ్డివామి దగ్ధం కావడంతో పశువులకు మేత కోసం ఇబ్బంది పడాల్సి వస్తోందని పూరిగుడిసెలో ఇంటి సామగ్రితో పాటు వ్యవసాయ దిగుబడులు కూడా కాలిపోయాయని బాధితుడు వాపోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక అధికారులు మంటలను అదుపు చేశారు. సంఘటనా స్థలాన్ని వీఆర్వో రవీంద్రుడు పరిశీలించి నివేదికలు తహసీల్దారుకు అందజేశారు.

# మామిడిలో సస్యరక్షణ చర్యలు చేపడితే దిగుబడులు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 20, ప్రభాతవార్త



మామిడిలో రైతులు సస్య రక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చని ఉద్యాన వనశాఖాధికారి నాగమణి పేర్కొన్నారు. శనివారం మండ లంలోని మద్దిరేవుల కస్తూరిరాజుగారిపల్లెలో మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంచి దిగుబడులు వచ్చేందుకు రైతులు తీసుకోవాల్సిన మందుల పిచికారి, ఎంత మోతాదులో ఎరువులు విషయాలు సూచించారు. పంటలకు వచ్చే తెగుళ్లు, ఆశించే పురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు. కార్యక్రమంలో రైతు భరోసా సిబ్బంది పరిమళ, లావణ్య, రైతులు పాల్గొన్నారు.

# బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యం

కడప వైద్యవిభాగం, జనవరి 20, ప్రభాతవార్త:



బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డా.లాకా వెంగళరావు తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంచం వీరయ్య ఆధ్వర్యంలో బీసీల రాజ్యాధికారం కోసం మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర పట్టణానికి శనివారం చేరుకున్న అనంతరం వైఎస్‌ఆర్ ప్రెస్‌క్లబ్ వరకు జరిగింది. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లా డుతూ దేశంలో 70 కోట్ల మంది బీసీలున్నా ఏ రాష్ట్రంలో కూడా బీసీలకు రాజ్యా ధికారం దక్కడం లేదని తెలిపారు. రాష్ట్రంలో 140 బీసీ కులాలు ఉన్నా చట్ట సభలకు వెళ్లిన వారు ఒకరిద్దరే బీసీ నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడమే తమ లక్ష్యమన్నారు. బీసీలు ఒక కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను నిలిపి గెలిపించుకోవాలని కోరారు. బీసీ సమాఖ్య అధ్యక్షుడు డా.సోమా లక్ష్మీనరసయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెన్నా సరళాదేవి మాట్లాడుతూ ప్రొద్దుటూరులో 65 శాతం ఎపైగా బీసీ ఓటర్లున్నా బీసీల ప్రాతినిధ్యం లేకపోవడం దారుణమన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు బీసీలకు సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. తొగటవీర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బండారు సూర్యనారాయణ, జనగణనలో కులగణన చేపట్టేలా కేంద్రాన్ని కోరాలని సూచించారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ అందరికీ భోజన ఏర్పాటు చేశారు. సమాఖ్య స్టేట్ సెక్రటరీ జనరల్ వెంకటరమణ, రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గురుమూర్తి యాదవ్, రెడ్డయ్య, కత్తి విజయకుమార్, దుర్గారావు, విజయవాడ టౌన్ వైస్‌ప్రెసిడెంట్ లక్ష్మణరావు, రాష్ట్ర ప్రచార అధ్యక్షులు చింతల కృష్ణ, కడప జిల్లా మహిళా అధ్యక్షురాలు సుభాన్ బీ, వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీదేవి, జింకా రాజశేఖర్, గీత, ప్రభుకుమార్, జింకా జయప్రకాష్, సుధాకర్‌పాల్గొన్నారు.

# వైభవంగా సీతారామ కల్యాణం



కడప వైద్యవిభాగం, జనవరి 20, ప్రభాతవార్త

కడప నగరం 50వ డివిజన్ రూకవారిపల్లె సచివాలయం వద్ద శనివారం ఉదయం సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పోతుల వెంకటరామిరెడ్డి వారి అన్నదమ్ముల బంధుమిత్రుల ఆధ్వర్యంలో కీర్తిశేషులు పోతుల చిన్న ఓబుల్‌రెడ్డి, కంచమ్మవారి జ్ఞాపకార్థం రూకవారిపల్లెలో సీతారాముల కల్యాణం జరిగింది. 500 సంవత్సరాల తరువాత అయోధ్యలో శ్రీరాముని విగ్రమం ప్రతిష్ట సందర్భంగా రూకవారిపల్లె, పొలంపల్లి గ్రామాల ప్రజలంతా చల్లగా ఉండాలని కోరుకుంటూ ఈ కల్యాణాన్ని ఏర్పాటు చేశారు. ప్రజలంతా ఈ పవిత్ర కార్యక్రమాన్ని తిలకించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోతుల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారి కల్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు పొంది స్వామి వారి కృపకు పాత్రులైనందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించాలి

ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త



దేశంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వాలు చట్టం తీసుకురావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకవెంగళరావు డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాధికారంలో ప్రాధాన్యత పెంచాలని ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు లాక వెంగళరావు ఆధ్వర్యంలో చేపట్టిన మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్ర శనివారం ప్రొద్దుటూరుకు చేరుకుంది. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనగణనతో పాటు కులగణన కూడ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీసీలంతా కూటమిగా ఏర్పడి అసెంబ్లీ అభ్యర్థులుగా 90 స్థానాలకు, 13పార్లమెంట్ స్థానాలను బీసీలకు కేటాయించాలని కేంద్రం 275 పార్లమెంట్ స్థానాలను బీసీలకు కేటాయించేలా చట్టం తీసుకు రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీల అభివృద్ధి సంక్షేమం రాజ్యాధికారంలో ప్రాధాన్యత కోసం వంద అసెంబ్లీ నియోజికవర్గాలను ఎంచుకొని ఇచ్ఛాపురం నుండి తిరుపతి వరకు మరో స్వాతంత్ర్య పోరాట రథయాత్రను చేపట్టినట్లు తెలిపారు. ఫిబ్రరి 4వ తేది తిరుపతిలో రథయాత్ర ముగింపు సంధర్భంగా గొన్న బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చల్లా రాజగోపాల్ భోజన సదుపాయం కల్పించారు. సమావేశంలో బీసీ సమాఖ్య వ్యవ స్థాపక అధ్యక్షులు డాక్టర్ లక్ష్మినరసయ్య, జాతీయ బీసీసంక్షేమసంఘం సెక్ర టరీ జనరల్ బడబాగ్ని వెంకటరమణ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కత్తి విజయ్‌కుమార్, జిల్లా మహిళ అధ్యక్షురాలు సుబాన్ బి.తొగటవీర క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ, రామచంద్రరాజు, నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు బీసీ నాయకులు లక్ష్మిదేవి జింకా రాజశేఖర్, చిన్న, గీత, ప్రభుకుమార్, జింక జయప్రకాష్, బాలగిరి సుధాకర్, రాజు, నాగయ్య, కృష్ణ పాల్గొన్నారు.

# ప్రజాభీష్టం మేరకే క్లాక్ టవర్ నిర్మాణం

## ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజికవర్గాన్ని సుందరణలో భాగంగా పట్టణంలోని శివా లయం కూడలిలో ప్రజాభీష్టం మేరకు అందమైన 150అడుగుల క్లాక్ టవర్ నిర్మాణంలో భాగంగానే సాయిల్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం శివాలయం కూడలిలో క్లాక్ టవర్ నిర్మాణం కోసం నిర్వహిస్తున్న సాయిల్ పరీక్షలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు గౌరవాన్ని ఇనుమడింపజేసే విధంగా అమెరికాలోని అందమైన క్లాక్ టవర్ నమూనాతో 150 అడుగుల అందమైన అత్యాధునిక క్లాక్ టవర్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలి పారు. అందులో భాగంగానే పట్టణ నడిబొడ్డున జాతీ జెండా ఆవిష్కరించడం కూడ ప్రజాభీక్షమే అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు, కౌన్సిలర్ కమాల్‌బాష, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పడిగాల దస్తగిరి, వైసిపి నాయకులు ఎద్దుల రాయపురెడ్డి, మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి సహకరించండి

ముద్దనూరు, జనవరి 20, ప్రభాతవార్త



అయోధ్యలో శ్రీరామ ప్రతిష్ట సంధర్భంగా ముద్దనూరు శ్రీ కోదం దరామ స్వామి దేవస్థాన విశేషపూజ మహోత్సవములు జరుగునని, భక్తులందరు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందగల రని కమిటీ సభ్యులు పేర్కొ న్నారు. ఇందులో భాగంగా 22వ తేది సోమవారం "అయేధ్య" రామ జన్మభూమి యందు శ్రీరామ విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని ఉదయం 8-00గంటలకు శ్రీ కోదండరామ స్వామికి పంచా మృతాబిషేకము, మహానివేదనము, మంగళహారతి, తీర్థప్రసాదాల వితరణ జరుగును. అనం తరం శ్రీ కోదండరామాలయము ఆలయ అభివృద్ధి నిర్మాణము విశయ ములను గురించి అభిప్రాయ సేకరణ, ఆలయ అభివృద్ధి కమిటి ఏర్పాటు తదుపరి కార్యాచరణ ప్రకటించుట జరుగునని, తదుపతి మధ్యాహ్నం 12 నుండి "శ్రీ సీతారాముల గ్రామోత్సవం" జరుగునని వారు పేర్కొన్నారు.

# పీస్ కమిటి మీటింగ్ నిర్వహించిన సీఐ

ముద్దనూరు, జనవరి 20, ప్రభాతవార్త



22వ తేది అయోధ్యలో జరుగు శ్రీరామ మందిరము ప్రతిష్ట సంధర్భంగా ప్రజలందరూ శాంతి యుతంగా సదరు కార్యక్రమం జరుపుకోవాలని సీఐ నరేష్ బాబు శనివారం ముద్దనూరు పోలీస్‌స్టేషన్ నందు అన్ని మతాలకు చెందిన పీస్ కమిటి సభ్యులతో మీటింగ్ నిర్వహించారు. మండల ప్రజలందరు సహకరించి శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ మైనుద్దీన్ పీస్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# నిందితుడు అరెస్ట్

రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త

మండలంలోని మన్నూరు పోలీసుస్టేషన్ ఆర్మ్స్ యాక్టు కింద కేసులో ఓ నింది తుడు 22 ఏళ్లుగా తప్పించుకు తిరుగుతున్నారు. రోళ్లమడుగు నడింపల్లెకు చెందిన తలపనేని సుధాకర్‌నాయుడుపై మన్నూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు అయి ఉంది. రాజంపేట డిఎస్‌పి, రాజంపేట రూరల్ సిఐ ఆదేశాల మేరకు మన్నూరు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని పట్టుకుని శనివారం నందలూరు కోర్టులో హాజరుపరిచారు. నిందితునికి 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ భక్తవత్సలం తెలిపారు.

# టీడీపీలో తారాస్థాయికి చేరిన విభేదాలు



పోరుమామిళ్ల, జనవరి20 (ప్రభాతవార్త)

బద్వేలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజ యమ్మ, ఆమె కుమారుడు రితేష్ కుమార్‌రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా టీడీపీలో విబేదాలు తారా స్తాయికి చేర నున్నాయని వీరి విధానాలను మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్తామని మండల టీడీపీ నాయకులు చెరుకూరి రవి పేర్కొన్నారు. కమలాపురంలో జరిగిన చంద్రబాబు నాయుదును కలవ నీయకుండా తనపై భౌతిక దాడి చేసిన రితీష్‌రెడ్డికి వ్యతిరేకంగా అసమ్మతి నాయకులు టీడీపీ మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి ఓబుళాపురం రాజశేఖర్, సీనియర్ నాయకులు కర్నాటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు జరుగుతున్న ఇబ్బందులపై తమకు న్యాయం చేయాలని కోరనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శిరీష, కలసపాడు మండల నాయకులు బీరం సుబ్బారెడ్డి, ప్రహ్లాదరెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాతృభాషలను కొనసాగించాలి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 20, ప్రభాతవార్త

జాతీయ విద్యావిధానం- 2020 మాతృ భాషలకు సముచిత ప్రాధాన్యాన్ని కల్పించిందని, దీన్ని అనుసరించి రాష్ట్రంలో మాతృ భాషలో విద్యాభోధనను కొనసాగించాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్య క్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి అన్నారు. కేంద్ర వెల్లడించిన తాజా మార్గదర్శ కాల ఆధారంగా కేజి నుండి పీజి వరకు విద్యా, వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడ ఆయా మాతృభాషలలో అందుబాటులో ఉంచాలని పేర్కొనడం సంతోషకరం అన్నారు. రాష్ట్రంలో నిర్బంధంగా డిగ్రీ స్థాయిలో అమలవుతున్న ఆంగ్ల మాధ్యబోధన విధానాన్ని రద్దుచేసి, మాతృభాషలో విద్యార్థులు చదువుకునే అవకాశాన్ని కల్పించాలని ఆయన కోరారు. జాతీయ భాషలుగా ఎనిమిది షెడ్యూల్‌లో పొందుపరిచిన 22భాషల్లో పాఠ్యపుస్తకాలను గ్రంధాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరాన్ని గుర్తించాలని ఆయన కోరారు. సంపూర్ణ విద్యా వికాసం మాతృభాషలోనే సాధ్యపడుతుందని ఈ విశయాన్ని ప్రభుత్వాలకు తెలియకపోవడం బాధాకరమణి ఆయన అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో భారతీయ భాషలకు సముచిత ప్రాధాన్యాన్ని కల్పించగా, పాలకులు దాన్ని వక్రీకరిస్తూ మాట్లాడటం సరికాదని ఆయన హితవు పలికారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

# రామాలయాలకు పట్టువస్త్రాలు పంపిణి



ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త

అయోధ్యలో ఈనెల 22న రామాలయం ప్రారంభోత్సవం సంధర్భంగా భార తీయ జనతాపార్టీ ఆదేశాల మేరకు బిజెపి నియో జికవర్గ కన్వీనర్ గొర్రె శ్రీనివాసులు పట్టణంలోని పలు దేవాలయాలను సందర్శించి అయోధ్య నుంచి వచ్చి న పట్టు వస్త్రాలను జెండాలను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా 22వ తేదిన స్వామి వారు, సీతమ్మవారు, లక్ష్మణవారు, హనుమంతులకు అలంకరించాలని పూజారులను ఆయన కోరారు. అయోధ్య నుంచి వచ్చిన పట్టు వస్త్రాలను చూసి పూజారులు ఆనందం వ్యక్తం చేశారు. సోమవారం ఆలయాలలో భారీ ఎత్తున కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నదానం కూడ చేస్తు న్నామని వివరించారు. కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యదర్శి సుబ్రమణ్యం, పార్టీ నాయకులు వద్ది సుబ్బయ్య, శరత్‌బాబు, పురుషోత్తం, ఉలసాల రామచంద్రుడు పాల్గొన్నారు.

# అంగన్వాడీలను ఉద్యోగం నుంచి తొలగించడం అసంభవం

## సిపిఐ, సిఐటియు, అంగన్వాడి వర్కర్స్ రాస్తారోకో

రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త



అంగన్వాడీలను ఎస్మా ప్రయో గించి ఉద్యోగం నుంచి తొలగించడం అసాధ్యమని సిపిఐ, సిఐటియు, ఎఐటియుసి, అంగన్వాడి వర్కర్స్ యూనియన్, ఇతర ప్రజా సంఘా లు శనివారం 40వ రోజు అంగ న్వాడీల టీచర్ల ఆందోళనకు సంఘీభావం ప్రకటించి జాతీయ రహదారిలో రాస్తారోకో నిర్వహించారు. జగన్ సర్కార్ బెదిరింపులకు భయపడాల్సిన అవసరం లేదని యూనియన్ నేతలు పేర్కొన్నారు. సమ్మెను అనచివేసేందుకు ఎస్మా చట్టం ప్రయోగించడం దుర్మార్గమన్నారు. జగన్ సర్కార్ మొండివైఖరి విడనాడి అంగన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎంఎస్ రాయుడు, అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీలక్ష్మీ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహా, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, ఎఐటియు పట్టణ కార్యదర్శి సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలకు ఈనెల 22న సెలవులు ప్రకటించాలి : ఏబీవీపీ


కడప కార్పొరేషన్, జనవరి 20, ప్రభాతవార్త



500 సంవత్సరాల భారతీయుల కల నెరవేరుతున్నది. అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట ఈనెల 22న జరుగుతు న్నందువల్ల విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించాలని ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున జగన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కడపలో ఆయన మాట్లాడుతూ శతాబ్దాల కాలంగా భారతీయులు ప్రానాలు అర్పించిన పోరాటాల ఫలితంగా జనవరి 22న అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరుగు తున్న వేళ దేశవ్యాప్తంగా విద్యాలయాలకు సెలవులు ప్రకటించారని కానీ ఏపీలో మాత్రం విద్యార్థులకు సెలవు ప్రకటించకపోవడం దారుణమన్నారు. తక్షణమే విద్యార్థులకు 22వ తేదీ సెలవు ప్రకటించాలని కోరారు.

# పదోన్నతులపై ఏపీ ఎన్జీవో సంఘం అభ్యంతరం

కడప కార్పొరేషన్, జనవరి 20, ప్రభాతవార్త



హెడ్ నర్సస్ నుంచి నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్-2 పదోన్నతులపై ఏపీ ఎన్జీవో సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు వెంగల్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, ఎన్‌జీవో నాయకులు కాసన్నలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయంపై రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రత్నకుమారిని కలిశారు. సీనియార్టీపై అభ్యంతరాలు, కర్నూలు క్యాన్సర్ హాస్పిటల్‌లో నర్సింగ్ సూపరింటెండెంట్ పోస్టు వచ్చిందని కౌన్సెలింగ్ నందు పోస్టు జత చేయాలని కోరడంతో ఆమె సానుకూలంగా స్పందించారు. అభ్యంతరాలను పరిశీలించి సరి చేస్తామని పేర్కొన్నారు.

# ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే జనగణన

గోపవరం,జనవరి,20 ప్రభాతవార్త;



ఉన్నతాదికారుల ఆదేశాల మేరకే జనగణన సర్వేని నిర్వహీస్తూన్నామని రచాయిపేట గ్రామ పంచాయితీ కార్యదర్శి నిఖిత అన్నారు. ఈ మేరకు శనివారం ఆమె విలేఖరు లతో మాట్లాడుతూ ఎంపిడిఓ సాయి నాయక్, ఎమ్ఎస్ఓ నాగ రాజ, ఈఓపిఆర్‌డి షేక్‌హసీన, మండల స్దాయి అధికారులు కార్యక్రమాన్ని పర్య వేక్షిస్తున్నారన్నారు. ఈకేవైతఈ ద్వారా కుల గణనను నిర్వహిస్తూన్నామన్నారు. కార్యక్రమానికి ప్రజలు సహక రించాలన్నారు. సమర్ధవంతంగా గడువు లోపలనే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. వాలెంటర్లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొట్టాలలో కిశోర్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం

కలికిరి, జనవరి 20, ప్రభాతవార్త:



మండలంలోని పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామానికి శనివారం విచ్చేసిన తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డికి రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. ఈ సందర్భంగా పెద్ద గజమాలతో కిశోర్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికారు. మహిళలు మంగళ హారతి ఇచ్చి కిశోర్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలికారు. బళ్లారి డ్రమ్స్, టపాసులు పేల్చి అలాగే కొట్టాలకు విచ్చేస్తున్న సందర్భంగా తెదేపా భారీ ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయడంతో కొట్టాల గ్రామం పసుపు మయం అయ్యింది. అనంతరం కొట్టాల గ్రామంలో తెదేపా నాయకులు, కార్యకర్తలతో కిశోర్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్టాల గ్రామాన్ని అభివృద్ధి చేసిన ఘనత తమ నల్లారి కుటుంబానిదే అన్నారు. కొట్టాల గ్రామం తమ సొంత గ్రామమని కొట్టాలలో తమకు ఎవరూ శత్రువులు లేరన్నారు. తమ కుటుంబ సాయం పొందిన వారే ఇతర పార్టీలకు వెళ్లారని వారిపైన తమకు ఎలాంటి కోపాలు తమకు లేవన్నారు. వారు కూడా తమ కుటుంబ సభ్యులతో సమానమేనని కిశోర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కలికిరి మండలాన్ని తమ కుటుంబం అభివృద్ధి చేయడంతోనే ఈ రోజు రైతులు, మహిళలు స్థానిక ప్రజలు ఎంతో ఆర్థికాభివృద్ధి చెందారన్నారు. జరగబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తెదేపాకు ఓట్లు వేసి గెలిపించాలని పేర్కొన్నారు. పీలేరులో ఈనెల 24న తెదేపా జాతీయ అధ్యక్షుడు ఆధ్వర్యంలో జరగనున్న రా కదలిరా కార్యక్రమం వాయిదా పడడం జరిగిందన్నారు. ఈ నెల 27న పీలేరులో రాకదలిరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అధిక సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, పీలేరు నియోజకవర్గం తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.అగస్తీశ్వర్, మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, టి.సంగ్రవారిపల్లె సర్పంచ్ జావీదా, కొట్టాల గ్రామం తెదేపా యువ నాయకులు బొజ్జా హేమాంబరం, కొట్టాల చెల్లయ్య, పి.దేవేంద్ర, బి.మల్లయ్య, బి.రెడ్డయ్య, అనంతయ్య, కొట్టాల ప్రభుత్వ పాఠశాల ఛైర్మన్ వాసనూరి నాగరాజు, సీనియర్ నాయకులు వాసనూరి చిన్నరెడ్డయ్య, శంకరయ్య, నాయకులు సుధాకర్‌రెడ్డి, కలికిరి మండలం మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు మోహన్, రాంబాబు, మహిళా నాయకురాలు రోజా, కార్యకర్తలు సుధాకర్, వెంకటరమణ, రఘు, సురేష్ పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సేవలు

తంబళ్లపల్లె, జనవరి 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో స్థానిక గ్రామీణ ప్రాంత ప్రజల సౌకర్యార్థం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సేవలు విస్తృతం చేస్తున్నట్లు బ్యాంకు జనరల్ మేనేజర్ ప్రభాహరన్ తెలిపారు. శనివారం తంబళ్లపల్లె ములకల చెరువు రహదారిలో నూతన సప్తగిరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తంబళ్లపల్లెలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ స్థానిక కక్షిదారుల సహకారంతో అనుకున్న లక్ష్యాలను అధిగమించిందన్నారు. రీజనల్ మేనేజర్ జీఎంవీ ప్రసాద్ మాట్లాడుతూ తంబళ్లపల్లె బ్రాంచ్ అనతి కాలంలోనే స్థానిక ప్రజల మన్ననలతో ఆకట్టుకోవడానికి కార్యాలయ అధికారుల పనితీరును ప్రశంసలతో ముంచెత్తారు. తంబళ్లపల్లె బ్రాంచి మేనేజర్ మోహన్ మాట్లాడుతూ తంబళ్లపల్లె మండల ప్రజలు సప్తగిరి గ్రామీణ బ్యాంక్ సేవలను మరింత చేరువగా సద్వినియోగం చేసుకోవాలని మా పూర్తి సహకారం అందిస్తామన్నారు. తొలుత బ్రాంచ్ మేనేజర్ మోహన్ బ్రాంచ్ ఉన్నతాధికారులను ఘనంగా సత్కరించి స్వాగతించారు.కార్యక్రమంలో క్యాషియర్ చరిత, ఓంకార్, నాగేశ్వర, రైతులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన మల్లయ్య కొండ ఆదాయం



తంబళ్లపల్లె, జనవరి 20, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండల కేంద్రానికి సమీపంలోని మల్లయ్యకొండలో జరిగే మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పలు రకాల ఆదాయ వనరుల వేలం పాటలలో ఈ ఏడాది భారీగా ఆదాయం పెరిగినట్లు మల్లయ్యకొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, ఈవో రమణలు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు కొండపై ఈ ఆర్థిక ఏడాదికి జరిగిన వేలం పాటలలో లడ్డు ప్రసాదం రూ.6.26లక్షలు, తలనీలాలకు రూ.6.50లక్షలు, గౌరమ్మ గుడి నిర్వహణ రూ.2.15లక్షలు, వెలుగు మల్లమ్మ గుడి నిర్వహణ రూ.1.60లక్షలు, వీరన్న గెవి నిర్వహణ రూ.13500, కొబ్బరి చిప్పల సేకరణ రూ.80వేలు, దుకాణాల నిర్వహణ రూ.60వేలు, మొత్తం రూ.15,04,500 ఆదాయం లభించింది. వాహనాల పార్కింగ్ మరియు చెప్పుల భద్రపరుచుట వేలం పాటలు వాయిదా వేశారు. గత ఏడాది రూ.13.45లక్షలు ఆదాయం లభించింది. ఈ ఏడాది అదనంగా రూ.1,59,500 ఆదాయం వచ్చిందని ఛైర్మన్ విలేకరులకు తెలిపారు. మల్లయ్యకొండ ఆదాయం ఘనణీయంగా పెరగడానికి ఎమ్మెల్యే సహకారంతో కొండ అభివృద్ధితోనే సాధ్యమైనట్లు కొనియాడారు. ఈ వేలం పాటలో ఆలయ కమిటీ సభ్యులు, వేలంపాట దారులు పాల్గొన్నారు.

## బిజెపి కిసాన్‌మోర్చా జోన్ ఇన్‌చార్జ్‌గా కిరణ్‌కుమార్

మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :



భారతీయ జనతాపార్టీ కిసాన్‌మోర్చా రాయలసీమ జోన్-2 ఇన్‌చార్జ్‌గా కోసూరి కిరణ్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్‌స్వామి నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా కిరణ్‌కుమార్ శనివారం విలేకర్లతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియామకానికి సహకరించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరీ, జాతీయ కార్యదర్శి సత్యకుమార్, రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమార్ స్వామిలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ ఇరిగేషన్, పంటల భీమా, ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయకుండా చేస్తున్న అన్యాయం పట్ల పోరాటాన్ని చేస్తామన్నారు.పెండింగ్ ప్రాజెక్టులపైపోరాటాలు చేస్తామన్నారు.

## మిట్స్ కళాశాలకు ట్రిబుల్ ఏ రేటింగ్

కురబలకోట, జనవరి 20 ప్రభాతవార్త :



కురబలకోటమండలం అంగళ్ళుకు సమీపాన ఉన్న మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయి అవార్డు లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. జాతీయ స్థాయిలో ఎన్‌పిటీఈఎల్ వారు ఆన్‌లైన్‌లో జులై డిసెంబర్ 2023 సెషన్‌లో నిర్వహించిన పరీక్షలలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు మొత్తం 6338 సర్టిఫికెట్ కోర్సుకు హాజరు కాగా అందులో 5538 ప్రతిభ కనపరచి జాతీయస్థాయిలో ఎన్‌పిటీఈఎల్ సర్టిఫికెట్‌ను పొందడమే కాక, కళాశాలకు ట్రిబుల్ ఏ రేటింగ్‌తో పాటు టాప్10లో మిట్స్ కళాశాలకు గుర్తింపును అందించినట్లు ఆయన తెలిపారు. చెన్నైలోని ఇండియన్‌ఇన్‌స్టిట్యూట్‌ఆఫ్ టెక్నాలజీ మద్రాస్‌లో జరిగిన అవార్డుల కార్యక్రమంలో కళాశాల మెకానికల్ ప్రొఫెసర్ డాక్టర్ పృధ్విరాజ్‌ను ఈ అవార్డును అందుకొన్నట్లు ఆయన తెలిపారు. ఈ గుర్తింపుకు కృషి చేసిన విద్యార్థులు, అధ్యాపకుల కృషికి కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్ చౌదరి, ఈడి కీర్తి నాదేళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలకు ఆర్థికంగా ఉంటేనే సమాజాభివృద్ధి

మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి



మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :

మహిళలు ఆర్తికంగా అభివృద్ది చెందితేనే సమాజాభివృద్ది చెందుతుందని మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి తెలిపారు. శనివారం మున్సిపాలిటి పరిధిలోని నక్కలదిన్నె,పప్పిరెడ్డిపల్లె పాఠశాల వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తొందన్నారు. వీటిపై వార్డు స్తాయిలో లబ్దిదారులకు అవగాహన కల్పించేందుకే వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తొందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా మహిళల ఆర్తికాభివృద్దికి ముఖ్యమంత్రి పెద్దపీత వేశారన్నారు. మహిళలు అందరూ వైకాపా ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా అనేక పథకాలను పేద ప్రజలకు ప్రవేశపెట్టారన్నారు. మున్సిపాలిటి పరిధిలోని అన్ని వార్డుల్లో ఈ కార్యక్రమం నిర్వహించి లబ్దిదారులకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఈశ్వర్‌నాయక్, మున్సిపల్ ఆర్ఓ నాగేశ్వర్‌రావు, ఈ-2 రామూర్తినాయక్, బ్యాంకు మేనేజరన్లు, మెప్మా పిఆర్‌పి, ఆర్‌పిలు, మహిళలు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షులను కలసిన కాంగ్రెస్ నాయకులు

మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :



రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైఎస్.షర్మిలను శనివారం మదనపల్లె నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ కలిశారు. షర్మిల పిసిసి పదవి చేపట్టిన తొలిసారిగా కడప జిల్లాలోని ఇడుపుల పాయకు విచ్చేశారు. ఈ సందర్భంగా మదనపల్లె నుంచి రెడ్డిసాహెబ్ తన అనుచరులతో పెద్దఎత్తున వాహనాల్లో వెళ్ళి షర్మిలను కలవడం జరిగింది. పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నుంచి వాహనాల ద్వారా ర్యాలీగా వెళ్ళి బెంగుళూరు బస్టాండులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద బాణసంచాపేల్చి ఇడుపుల పాయకు వెళ్ళారు. షర్మిలతో మదనపల్లె నియోజకవర్గం గురించి వివరించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు వై.సురేంద్రరెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, ఎస్ఎ.బాషా, పివి.రమణ, మహబూబ్‌పీర్, రమేష్, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాభారత్ నాటకం ప్రదర్శనను విజయవంతం చేయండి



రామసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రంలోని గుంతలపేట గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీమహాభారత అభినయనాటక ప్రదర్శన విజయవంతం చేయాలని టిటిడి ఆస్థాన భగవతారిని చంద్రశేఖర్, టిటిడి విశ్రాంతి ఉద్యోగి, టి.నారాయణ సీనియర్ కళాకారులు అధ్యక్షులు నందిఅవార్డు గ్రహిత, మట్లవారి పల్లె నాగప్ప ఆధ్వర్యంలో ఈ నాటకాన్ని ప్రదర్శించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎంపిడిఓ నారాయణ స్వామి, డిటీ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు నాగరాజు, నాటక నిర్వాహక కమిటి సభ్యులు నాటక ప్రదర్శన పోస్టర్లను ఆవిష్కరణ జరిగింది.

## క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

మాజీ ఛైర్మెన్ విజయ్



రామసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండల కేంద్రపరిధిలోని కర్నాటక బార్డర్‌లోని ముళబాగల్ తాలూకా ఆవణి గ్రామ పంచాయితీ నందు ఏపిఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు మాజీ ఛైర్మెన్ విజయ్, మాజీ జిల్లా అధ్యఓఉలు రవిలు ఘనంగా ప్రారంభించారు. ఈ అవణి గ్రామానికి అయోధ్య రాముని జన్మస్థానంకు సంబంధం ఉన్నదని తెలిపారు. సీతాదేవి ఇద్దరు పిల్లలు లవుడు, కుసుడు జన్మినిచ్చిన ప్రదేశం ఈ అవంతి క్షేత్రం, మూడు రోజుల పాటు జరిగే పోటీలకు ఆరుజట్లు పాల్గొన్నారు. గెలిపొందిన మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.20వేలు, మూడో బహుమతి రనూ.10వేలు ప్రతి మ్యాచ్‌గెలిచిన టీమ్ ఉత్తమ ప్రదర్శన కనబరచిన ఆటగాళ్ళకు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్‌మెన్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## నవోదయ పరీక్షలకు 241 మంది హాజరు

తంబళ్లపల్లె, జనవరి 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల కేంద్రంలో శనివారం జవహర్ నవోదయ ఎంపిక పరీక్షలకు 241 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎంఈవో నాగ సుబ్బరాయుడు, మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్‌కుమార్‌లు విలేకరులకు తెలిపారు. ఉదయం తంబళ్లపల్లెలో రెండు పరీక్ష కేంద్రాల్లో జడ్పీ హైస్కూలుకు 144 మంది విద్యార్థులకు గాను 124 మంది, మోడల్ స్కూలు పరీక్షా కేంద్రానికి 284 మంది విద్యార్థులకు గాను 241 మంది హాజరయ్యారు. ఎస్సై లోకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జవహర్ నవోదయ ఎంపిక పరీక్షలు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగినట్లు అబ్జర్వర్లు తెలిపారు.

## మదనపల్లె వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్‌ను కలసిన ఎంపిపి



రామసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండల ఎంపిపి కుసుమకుమారి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ నిషార్‌అహ్మద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఆయన స్వగృహంలో ఆయనను కలిసి నియోజకవర్గ స్థితిగతులపై వివరించారు. ఈయనను కలసిన వారిలో సచివాలయ కన్వీనర్ భాస్కర్, జబీ పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఆడుదాం, ఆంధ్రా పోటీలు

ఎంపిడిఓ నారాయణస్వామి



రామసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త :

రామసముద్రం మండలంలో ప్రశాతంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు ముగిశాయి. చెంబకూరు జడ్పిహైస్కూల్ క్రీడా మైదానంలో వాలీబాల్ పోటీలు ఆర్.నడింపల్లి పంచాయితీ కాప్పల్లె పంచాయితీ సచివాలయ క్రీడాకారులు పోటీ జరిగింది. కాప్పల్లె నడింపల్లె జట్లు పోటీ పడ్డారు.క్రికెట్ విజేత పెద్దకురప్పల్లె సచివాలయం జట్టు, చివరకు కాప్పల్లె వాలీబాల్ సచివాలయ జట్టు విజయం సాధించింది. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను విజయవంతం చేసిన పీడి చంద్రశేఖర్, వంశీ, పిఈటీలను ఘనసన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, ఈఓఆర్‌డి చంద్రశేఖర్‌రెడ్డి, గురుమూర్తి, జికేచంద్ర, హరినాయుడు, చంద్ర, జింకల శ్రీనివాసులు, షమీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి..భవిష్యత్తుకు గ్యారెంటీ

రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్

మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణంలోని మోతీనగర్ 13వ వార్డులో బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ అనే ఈ కార్యక్రమాన్ని శనివారం వార్డు ఇన్‌చార్జ్ ఎస్ఎ.నస్రిన్‌తాజ్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎస్ఎ.మస్తాన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీలు విసుగు చెందారని, ఒక్కచాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేసింది ఏమీ లేదన్నారు.వైకాపా నాయకులు భూకబ్జాలకు పాల్పడి, అరాచకపాలనను సృష్టించారే తప్పా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో వెనకంజులో ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేయడమే లక్ష్యంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, ఎస్ఎం.రఫి, దాదాపీర్, ఎస్‌కె.ఖాదర్‌వల్లీ, ఎస్ఎ.సత్తార్, రాటకొండ సోము, బావాజాన్, ఎస్ఎల్‌వి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

పీలేరు, జనవరి 20 ప్రభాతవార్త:



ప్రతి ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎంవీఐ విజయకుమారి, సీఐ మోహన్‌రెడ్డి అన్నారు. 35వ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శనివారం వాహన డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈసమావేశంలో ఎంవీఐ విజయకుమారి మాట్లాడుతూ రాష్ట్ర రవాణాశాఖ ఆదేశాలతో జనవరి 20వ తేదీ నుంచి ఫిబ్రవరి 19వతేదీ వరకు రోడ్డు భద్రత వారోత్సవాలు పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఘాట్ రోడ్డు మార్గంలో వాహనదారులు చాలా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడుపరాదని వాహనదారులకు సూచించారు. ప్రతి ఒక వాహనానికి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్సు తప్పనిసరిగా కలిగి ఉండాలని వాహనదారులకు సూచించారు. మద్యం తాగి వాహనాన్ని నడిపితే ఆరు నెలలు జైలుశిక్ష విధించడం జరుగుతుందన్నారు.సమావేశంలో రవాణాశాఖ సిబ్బంది రవి,వాహన డ్రైవర్లు పాల్గొన్నారు.

## పీలేరులో శ్రీవారి కళ్యాణమండపంలో జనసేన సమావేశం

పీలేరు, జనవరి 20 ప్రభాతవార్త:



ఉమ్మడి జిల్లా పీలేరులో ఆదివారం మొరవపల్లెలో శ్రీవారి కళ్యాణమండపంలో జనసేన పార్టీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్‌కళ్యాన్ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి జనసేన పార్టీని అభివద్ది పథంలో నడిపించటం జరుగుతుందన్నారు. ఆదివారం 2వేల మందితో సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జనసేన పార్టీ సమావేశానికి జనసేన నాయకులు హాజరై సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

## ప్రమాదరహిత డిపోగా అందరూ కృషిచేయాలి

పీలేరు, జనవరి 20 ప్రభాతవార్త:



స్థానిక డిపో గ్యారేజీ నందు శనివారం సూపరింటెండెంట్ మెకానికల్ విభాగం కార్యాలయం నందు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా డిపో మేనేజరు బండ్లకుమార్ అధ్యక్షతన మెకానికల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. శనివారం నుంచి డ్రైవర్లందరి వద్ద నుంచి అర్జీలు తీసుకోవాలని బస్సులు డ్రైవర్లకు కావాల్సినట్లుగా అన్ని రిపేరు చేసి ఇవ్వాలని 21, 22 తేదీలలో సమస్యలు తెలుసుకుని నమోదు చేసి అందుకు సంబంధించిన సెన్సెస్ చేసి 23, 24 తేదీలలో డ్రైవర్ చెప్పిన సమస్యలన్నీ అటెండ్ అయ్యి రిపేరు చేసి ఇవ్వాలని తెలియజేశారు. పీలేరు డిపోని ప్రమాదరహిత డిపోగా చేయాలని దీనికి అందరు కృషిచేయాలని తెలిపారు.కార్యక్రమంలో మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోడికత్తి డ్రామాతో అధికారంలోకి వచ్చిన జగన్

ఎస్‌సిసెల్ అధ్యక్షులు సురేంద్రబాబు



పెద్దతిప్పసముద్రం, జనవరి 20 ప్రభాతవార్త :

కోడికత్తి శీనూ కేసును వేగవంతం చేయాలని, శీనూ తల్లి, అన్నకూ మద్దతుగా శనివారం బి.కొత్తకోటలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద టిడిపి నియోజకవర్గ ఎస్‌సిసెల్ అధ్యక్షులు సురేంద్రబాబు ఆధ్వర్యంలనో ఎస్‌సిసెల్ నాయకులు వైకాపా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసనలో భాగంగా ఆయన మాట్లాడుతూ కోడికత్తి డ్రామాతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అదే కోడికత్తి డ్రామాలో కీలకుడు అయిన శీనూ బలిపశువును చేశాడని, కోడి కత్తికేసులో శీనూ అరెస్టు అయి ఐదేళ్ళు గడుస్తున్నా ఇప్పటి వరకు బెయిల్ రాలేదని తెలిపారు. దళితుల విషయంలో వైకాపా అరాచకాలు సాగిస్తొందని సురేంద్రబాబు పేర్కొన్నారు. ఒక్కపక్క దళితులపై దహనకాండ సాగిస్తూ జనగ్ సైకోపాలనలో దళితులపై దాడి ప్రతిరోజూ జరుగుతూనే ఉన్నాయన్నారు. నాలుగన్నరేళ్ళల్లో దళితులపై ఆరువేలకు పైగా దాడులు జరిగాయని తెలిపారు. పిటిఎం మాజీ జడ్పిటిసి గూటం ఈశ్వరప్ప మాట్లాడుతూ దళితులకు రాజ్యాంగ బద్దంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి ఏమొహం పెట్టుకొని విగ్రహావిష్కరణ చేస్తున్నారో తెలియడం లేదన్నారు.కార్యక్రమంలో గంగులప్ప, శ్రీనాథ్, బిల్కు, బూచుపల్లి నరేష్, కోనప్ప తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకే కులగణన

పులివెందుల టౌన్, జనవరి 20, ప్రభాతవార్త :



రాష్ట్రంలో కులగణన సర్వే నిర్వహించి కులాల వారిగా ప్రభుత్వం నుండి వారికి రావల్సిన ంసక్షేమ పథకాలు, రిజర్వేషన్లను నిర్దేశించేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో కులగణన నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, 15వ వార్డు కౌన్సిలరు పురుషోత్తం అన్నారు. పులివెందులలో జరుగుతున్న కులగణనను శనివారం వారు పరిశీలించారు. ఇందులో భాగంగా వాలంటీర్లు గడపగడపకు వెళ్లి విధిగా ఖచ్చితమైన వివరాలు సేకరిస్తున్నారని, దీని వల్ల అణగారిన వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ సెక్రెటరీ నాగలింగం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్ల విస్తరణ నిధుల సమాచారం ఇవ్వాలి


వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త :



వేంపల్లెలోని పులివెందుల-గండి-కడప రోడ్డులోని విస్తరణ పనులకు సంబంధించిన నిధుల వివరాలకు సంబంధించి అధికారులు సమాచారం ఇవ్వాలని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి, నిమ్మకాయల మహమ్మద్ దర్బార్‌లు కోరారు. శనివారం పులివెందుల రోడ్డులోని రోడ్లు, భవనాల శాఖ ఈఈ కార్యాలయంలో అధికారిణి కలిసి నిధుల సమాచారం ఇవ్వాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్లు కటింగ్ చేయగా వేస్ట్ మట్టి తరలింపునకు ప్రభుత్వం రూ.1.30కోట్లతో టెండరు వేసిందన్నారు. వేంపల్లెకు చెందిన వైకాపా నాయకుడు ఆ టెండరు దక్కించుకున్నారన్నారు. ఆ తరువాత ఆ వ్యక్తి అధికారులతో కుమ్మక్కై వేస్ట్ మట్టిని తరలించలేదని, దీంతో ఆయా ప్రాంతాల్లో ప్రజలే వేస్ట్ మట్టిని సొంత డబ్బులతో ఎత్తి వేయించుకున్నారన్నారు. కాంట్రాక్టరు మట్టి తరలించుకున్నా నిధులు డ్రా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు రామాంజనేయరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనయతుల్లా, దక్కా రమేష్, మడకా శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

గాలివీడు, జనవరి 20(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేసినట్లు జిల్లా గ్రంథాలయ సెక్రటరీ అమీరుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయానికి కావాల్సిన స్థలం గురించి వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డితో చర్చించారు. గ్రామ సచివాలయం దగ్గర సర్వేనెంబర్ 796లో గ్రంథాలయానికి కావాల్సిన స్థలాన్ని కేటాయిస్తామని వైస్ ఎంపీపీ తెలిపార న్నారు. శాఖా గ్రంథాలయ పనితీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు.కార్యక్రమంలో శాఖా గ్రంథాలయ లైబ్రేరియన్ రామచంద్రనాయక్

## 40వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

రైల్వేకోడూరు,అర్బన్,జనవరి 20,ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు చేపడుతున్న సమ్మె శనివారంతో 40వ రోజుకు చేరింది.గత 40 రోజులుగా నిర్విదికంగా అంగన్వాడీ కార్యకర్తలు పలు రకాల సమ్మెలను చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం స్పందించలేదు. ఎన్నికల సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,కేంద్రాలకు తాళాలు వేసి రోడ్డు ఎక్కారు.డిమాండ్ ను కోరిన అంగన్వాడీ కార్యకర్తలకు అణువణువునా ప్రభుత్వం నుంచి వ్యతిరేక సమాధానాలే వస్తున్నాయని అంగన్వాడీ కార్యకర్తల నాయకులు,వారికి మద్దతు తెలుపుతున్న సిఐటియు నాయకులు పేర్కొన్నారు న్యాయమైన కోరికలను అడిగితే వాటి పట్ల స్పందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం వారిపై యస్మాలు విధించడం,హుకుములు జారీ చేయడం జరుగుతుందన్నారు. శనివారం సాయంత్రం లోను సమ్మెను విరమించకపోతే ఉద్యోగాల నుంచి తొలగించి కొత్తవారిని నియమించి అంగన్వాడీ కేంద్రాలను తెలుస్తామని ప్రభుత్వం నుంచి హుకుం జారీ చేసి ఆదేశాలను ఇవ్వడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికే 40 రోజులుగా సంక్రాంతి పండుగను కూడా లెక్క పెట్టకుండా సమ్మెను చేసిన అంగన్వాడీ కార్యకర్తలు వారు కోరిన డిమాండ్లను పరిష్కరించకపోతే ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాడుతామని వారు హెచ్చరించారు.

## శ్రీరామచంద్రుల జప మహాయజ్ఞం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

ఆర్‌ఎస్ఎస్ నాయకులు రామకోటి రాజు



బద్వేలు రూరల్, జనవరి20(ప్రభాతవార్త ):

శ్రీరామచంద్రుల జన్మభూమి అయోధ్యరామమందిర నిర్మాణం పూర్తి చేసుకుని ఈ నెల 22వ తేదిన అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరగబోయే అయోధ్య రామమందిరం విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పరమశివుడు జపించిన రామనామ జపహోమ యజ్ఞం కార్యక్రమాన్ని నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో 22వ తేది సోమవారం సాయంకాలం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆర్‌ఎస్‌వీస్ నాయకులు రామకోటిరాజు, సాకి ఈశ్వరయ్య, వెంకటేశ్వరస్వామి ట్రస్టుబోర్డు ఛైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ ఛైర్మన్ కేవి.సుబ్బారావు, దద్దం వెంకటేశ్వర్లు, పెద్ది సుధాకర్, బ్రహ్మదేవుని యర్రంరెడ్డితో పాటు పలువురు అన్నారు. బద్వేలు పట్టణంలోని శ్రీవారి సన్నిధిలో జరుగుతున్నటువంటి శ్రీరామచంద్రుల జపమహాయజ్ఞ కార్యక్రమానికి పట్టణ పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరన్నారు. అలాగే ఈ మహాయజ్ఞంలో భాగంగా శ్రీ రామచంద్రుల వేషధారణ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలలో 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాలలోపు బాలలు మాత్రమే పాల్గొనాలని ఈ పోటీలలో పాల్గొన్నవారికి ప్రత్యేక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

### 22న నాలుగు రోడ్ల కూడలిలో శ్రీరామచంద్రుని పట్టాభిషేకం:

ఈ నెల 22వ తేదిన నాలుగురోడ్ల కూడలినందు వినాయక చవితి పండుగ నిర్వహించు స్థలంలో అయోధ్య శ్రీరామచంద్రమూర్తి విగ్రహ ప్రతిష్ట పురస్కరించుకుని శ్రీ రామ పట్టాభిషేకం, స్వామివారి కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వినాయక ఉత్సవ కమిటి సభ్యులు మరియు బాలాజీ గ్రూప్ ఎండీ కేవి.సుబ్బారావుతో పాటు పలువురు తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో నరసింహా స్వామికి పూజలు

గోపవరం,జనవరి,20 ప్రభాతవార్త;



మండలంలోని వల్లెరవారిపల్లెకు సమీపంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి పుష్య మాసం రెండవ శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజాభిషేకాలను నిర్వహించారు. పలు రకాలైన పూల మాలలతో చేసిన స్వామి అలంకరణను కన్నుల పండుగగా భక్తులు దర్శించుకొన్నారు.ఆలయ పూజారి పెంచలయ్య అందించే సేవల పట్లా ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తంచేస్తోన్నారు. స్వామి కార్యక్రమం వీడియో ద్వారా సుదూర ప్రాంతాలకు ప్రసారం అయింది. అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేసారు.దాతల ఆర్థిక సహకారంతో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది,గ్రహ దోషాలకు గురైన వారికోసం ప్రత్యేక పూజలను నిర్వహించారు.

# రాచపల్లిలో పర్యటించిన పశువైద్య బృందం

– విటమిన్ల లోపంతోనే మృతి చెందిన ఆవులు

రామాపురం, జనవరి 20, ప్రభాతవార్త:

మండలంలోని రాచపల్లి గ్రామంలో గత నెల రోజుల నుంచి 15 ఆవులు మృతి చెందడంతో పశువుల యజమానులు శుక్రవారం సాయంత్రం రామాపురంలోని మూడు రోడ్ల కూడలిలో మృతి చెందిన ఆవుతో ననిరసన తెలపగా వైద్య బృందం శనివారం ఉదయం రాచపల్లి గ్రామంలో పర్యటించి చనిపోయిన ఆవుకు పోస్టుమార్టం నిర్వహించి ఆవుల మృతికి కారణాలు విటమిన్ల లోపమే అని క్యాల్షియం పాస్పరస్ లోపంగా గుర్తించినట్లు వివరించారు. పశువైద్య బృందం మృతి చెందిన ఆవు ముద్ర నమూనాలను సేకరించి వాటిని విజయవాడలోని రాష్ట్ర పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలకు పంపడం జరుగుతుందన్నారు. అనంతరం పశువైద్య బృందం గ్రామంలో పర్యటించి మరికొన్ని పశువుల నుంచి రక్త నమూనాలను సీరం సేకరించి ప్రయోగశాలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఉపసంచాలకకులు మాలకొండయ్య, లక్కిరెడ్డిపల్లె ఏడీ బెనర్జీ, జిల్లా పశువ్యాధి నిర్ధారణ బృందం రాంబాబు, మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్‌రెడ్డి, రైతు సంఘం నాయకుడు రంగారెడ్డి, ఆంజనేయులు, పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి 50 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

– ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న పులువురు

ఓబులవారిపల్లె, జనవరి 20, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలానికి చెందిన బొమ్మవరం పంచాయతీలో ఉన్న 30 కుటుంబాల కాపు, రెడ్డివర్గం 20 కుటుంబాలు క్షత్రియులు మొత్తం 50 కుటుంబాలకు సంబంధించిన వైసీపీ వారు ముక్కా రూపానందరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ముక్కవారిపల్లె గ్రామంలో ఆయన నివాసంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అన్ని విధాలా భారీగా వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు రాబోతున్నట్లు ప్రతాపరాజు, గడ్డం చెంగల్ రాజులు తెలిపారు.

# బి.కొత్తకోటలో వికసిత్ భారత్ విజయవంతం

– మున్సిపల్ కమిషనర్ మనోహర్

బి.కొత్తకోట, జనవరి 20, ప్రభాతవార్త:



బి.కొత్తకోట నగర పంచాయతీ కార్యాలయ ఆవరణంలో జరిగిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం విజయవంతమైనట్లు మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సైతం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన 17 రకాల పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పనులు జరిగాయని అయితే రాష్ట్ర ప్రభుత్వం ఆ పథకాలు మావిగా చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర సంక్షేమ పథకాలలో భాగంగా రైతులకు కిసాన్ సమృద్ధి, కూలీలకు ఉపాధి హామీ, తాగునీటికి జలజీవన్ మిషన్, నిరుపేదలకు పక్కా ఇళ్ల భారత్ ఉజ్వల, నిరుపేదలకు రేషన్ బియ్యం ఇంకా పలు అభివృద్ధి పథకాలతో ముందుకు దూసుకుపోతున్నట్లు చెప్పారు. అనంతరం మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబంధించిన కేంద్ర అభివృద్ధి పథకాల పనుల వివరాలను గ్రామ సభకు వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు ఉజ్వల గ్యాస్ సిలిండర్లు, స్టౌలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు దేరంగుల రామదాసు, ప్రధాన కార్యదర్శి మురళీ, గట్టు హరీష్, విష్వకర్మ యోజన తంబళ్లపల్లె కోఆర్డినేటర్ గోపి, సహ కోఆర్డినేటర్ ముకుందా, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భానుప్రకాష్, జిల్లా కార్యదర్శి శోభారాణి, మల్యం శివయ్య, రథం కోఆర్డినేటర్ మనోహర్‌గౌడ్, సకల రాము, మైనార్టీ నాయకులు షఫీ, మండలంలోని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

# మతపెద్దలతో జిల్లా ఏఎస్పీ సమీక్షా సమావేశం



ప్రొద్దుటూరు క్రైం, జనవరి 20, ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అయోధ్య రామ మందిరంలో జరగబోవు కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ప్రొద్దుటూరు పట్టణంలో నివాసం ఉండే వివిధ మత, కుల పెద్దలతో శనివారం 3వ పట్టణ పీఎస్ ప్రాంగణంలో కడప జిల్లా ఏఎస్పీ తుషార్ డూడి, అధ్యక్షతన పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కుల, మత, బేధాలు లేకుండా అందరం భారతీయులం అనే భావాన్ని వ్యక్తపరిచారు. అలాగే ప్రశాంత ప్రొద్దుటూరుగా మార్చడానికి అందరూ సహకరించాలని కోరారు. యువత అనవసరంగా సోషల్ మీడియాలో వచ్చే వార్తలు, సందేశాలు, వీడియో, ఆడియోలు నమ్మి శాంతికి విఘాతం కలిగించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారులు అందరూ హాజరయ్యారు.

# అందరికి ఆరోగ్యమే జగనన్న నినాదం

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త



రాష్ట్రంలో అందరికి ఆరోగ్యం ఇవ్వాలనే నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. శనివారం రాజంపేట ఏరియా ఆసుపత్రిలో 22 కోట్ల రూపాయల నాబార్డు నిధులతో 100 పడకల ఆసుపత్రిగా ఆధునీకరించిన ఆసుపత్రిని మేడా జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన అన్నిరకాల పరికరాలను మంజూరు చేయించి ఆసుపత్రిని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. రాజంపేట ప్రాంత ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, పంచాయతిరాజ్ ఇఇ కెజెఎస్ రెడ్డి, ఆసుపత్రి ఇన్‌ఛార్జి డాక్టర్ నాగేశ్వరరావు, వైకాపా నేతలు వడ్డే రమణ, చొప్పా యల్లారెడ్డి, మిరియాల సురేఖ, జావిద్‌అలీ, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కారులో రూ.8.50లక్షలు స్వాధీనం

కొండాపురం, జనవరి 20, ప్రభాతవార్త ః



కొండాపురం పోలీసుస్టేషన్ పరిధిలోని ముచ్చుమర్రి పునరావాస కేంద్రం వద్ద కడప-తాడిపత్రి జాతీయ రహదారిపై డీఎస్పీ శ్రీకాంత్, ఎస్.ఐ.యోగేంద్ర శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో అనంతపురం నుండి ఎర్రగుంట్లకు వెళ్తున్న కారును ఆపి సోదాలు నిర్వహించగా రూ.8.45లక్షలు నగదు ఉన్నట్లు గుర్తించారు. ఈ నగదును స్వాధీనం చేసుకుని సరైన ఆధారాలు లేకపోవడంతో తిరుపతి ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు.

# పులివెందులలో శాంతి కమిటి సభ్యులతో సమావేశం

పులివెందుల రూరల్, జనవరి 20, ప్రభాతవార్త ః



పులివెందులలోని అర్బన్ పోలీసుస్టేషన్ ఆవరణలో శనివారం శాంతి కమిటి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ వినోద్‌కుమార్ హాజరై మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్యలో రామమందిరంలో విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిర్వహించే శోభాయాత్రలు, పూజలు, ర్యాలీలు, తదితర వాటిలో ఎలాంటి కవ్వింపులకు పాల్పడవద్దని తెలిపారు. అన్నిమతాల వారు సంయమనం పాటించాలని తెలిపారు. ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఘర్షణలకు దిగకుండా పోలీసుల దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ బాలమద్దిలేటి, ఎస్సైలు హుసేన్, అరుణ్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం గురించి మాట్లాడే నైతికహక్కు జగన్‌కు లేదు

వేంపల్లె, జనవరి 20, ప్రభాతవార్త ః



సామాజిక న్యాయం గురించి మాట్లాడుతే నైతిక హక్కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దయ్యాలు వేదాలు వల్లించినట్లు, గాడ్సే అహింసగురించి పోరాడినట్లు ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు జగన్ తిలోదకాలిచ్చారన్నారు. జగన్ ప్రభుత్వం ఎస్సీలమీదనే ఎస్సీ చట్టాన్ని ప్రయోగించిందన్నారు. దళితడ్రైవరు సుబ్రహ్మణ్యంను వైకాపా నాయకులు చంపి డోర్ డెలివరి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో జగన్‌కు పరాజయం తప్పదు

– టీడీపీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, జనవరి 20, ప్రభాతవార్త:

రాష్ట్రంలో జరగబోవు ఎన్నికల్లో జగన్‌కు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఘోర పరాజయం తప్పదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. నగరంలోని 41వ డివిజన్ ఇన్‌ఛార్జి కర్నాటి ఓబుల్‌రెడ్డి, కర్నాటి చంద్రబాబురెడ్డిల ఆధ్వర్యంలో యువకులు, మహిళలు పెద్దఎత్తున టీడీపీలోకి శనివారం చేరగా వారికి శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవిలు పార్టీ కండువాలు కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారన్నారు. అన్ని విధాలా విఫలం చెందారని వచ్చే ఎన్నికల్లో పరాజయం తప్పదని పేర్కొన్నారు. కడప జిల్లాలో టీడీపీ జెండా ఎగురుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ముందుగా డివిజన్‌కు విచ్చేసిన శ్రీనివాసరెడ్డి, మాధవిలకు స్థానికులు క్రేన్ సాయంతో గజమాలను అలంకరించి పటాసులు పేల్చి డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, బి.శ్రీధర్, సుధాకర్ యాదవ్, స్థానిక నాయకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# యుద్ధంలో అభిమన్యుడు రాలేకపోయాడు.. జగన్ వస్తాడు!!

జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి

రాజంపేట అర్బన్, జనవరి 20 ప్రభాతవార్త



యుద్ధంలో పద్మవ్యూహం నుంచి అభిమన్యుడు బయటకు రాలేకపోయాడని.. రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల యుద్ధంలో అన్ని పార్టీలతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి యుద్ధం చేస్తున్నాడని జడ్‌పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. అభిమన్యుడు బయటకు రాలేకపోయినా.. జగన్ వస్తాడని అభివర్ణించారు. సామాజిక సాధికారత కోసం అలుపెరగని కృషి చేస్తున్న జగన్‌ను ఆదరించాలని మైనార్టీలకు విజ్ఞప్తి చేశారు. శనివారం రాయచోటి రోడ్డులో ఈద్గా అభివృద్ధి కోసం 33 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఆకేపాటి, ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ ఊరికి దూరమైన తక్కువ కాలంలోనే ఈద్గా అభివృద్ధికి మైనార్టీ పెద్దలు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇంకా అభివృద్ధి కోసం తాను ఎప్పుడైనా సహకరించేందుకు సిద్ధమేనన్నారు. చేసిన సాయాన్ని మరవకుండా వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి,ఎమ్మెల్సీ సి.రామసుబ్బారెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఎపిఎన్ఆర్‌టి గల్ఫ్ ప్రతినిధి ఇలియాస్ షేక్, రాజంపేట వైకాపా మైనార్టీ నేతలు జావిద్‌అలీ, న్యామతుల్లా, మునాఫ్, హైదర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాను అడ్డుకొన్న సర్పంచ్, ఉపసర్పంచ్‌లు



మదనపల్లె, జనవరి 20 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని రూరల్ మండలం కోళ్ళబైలు గ్రామ పంచాయితీలో కొందరు భూ కబ్జాకు యత్నించగా సర్పంచ్ ఆనందరెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజులు అడ్డుకొన్నారు. శుక్రవారం రాత్రి కోళ్ళబైలుగ్రామ పంచాయితీ సర్వేనెంబర్ 529లో ప్రభుత్వ స్థలంలో కొందరు వ్యక్తులు ఇటాచీలతో గుట్టను తొలగించి చదునుచేసి ఆక్రమణకు యత్నిస్తున్నారని రెవెన్యూ అధికారులు సమాచారం ఇవ్వడంతో వీఆర్ఓ జయరామ్ ఇటాచీని సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తహశీల్దార్ సెలవులో ఉండడం వల్ల భూఆక్రమణకు సంబంధించి విచారణ జరిపించి తహశీల్దార్ రాగానే స్థల విషయంపై నిగ్గ తేల్చుతామన్నారు. అప్పటి వరకు ఈస్థలంలో ఎవరూ ప్రవేశించరాదని తెలిపారు.ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# ప్రజల విశ్వాసం కోల్పోయిన చంద్రబాబును నమ్మే పరిస్థితి లేదు

ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త:



రాష్ట్రంలో 14ఏళ్ల ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబు రాష్ట్రానికి వరగబెట్టిందేమి లేదని, ముఖ్యంగా అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసిన నేపథ్యంలో ప్రజల విశ్వాసం కోల్పోయిన చంద్రబాబు వాగ్దానాలను నమ్మె పరిస్థితి లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. కమలాపురంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు వ్యాఖ్యలపై ఆయన ఘాటుగా స్పందించారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఏమి చేశావని నిలదీశారు. మోసపూరితమైన వాగ్ధానాలను చెప్పి ప్రజలనె మోసం చేసి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయావని విమర్శించారు. అందుకే చంద్రబాబు సభలకు స్థానిక నాయకులు చేసిన జన సమీకరణ నిదర్శనం అన్నారు. చంద్రబాబు సభకు స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొన్న పరిస్థితి లేకపోవడమేనన్నారు. మాంత్రికుడు తాయత్తులు సరుకులు అమ్మే పరిస్థితిలా చంద్రబాబు మాటలు గుర్తు తెచ్చేలా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఏడు నియోజికవర్గాలు కలిపి నిర్వహించిన బహిరంగ సభకు పేలవంగా జనం పాల్గొన్నారంటే చంద్రబాబు ప్రజల విశ్వసం కోల్పోవడమేనన్నారు. తన సమీకరణలో స్థానిక టిడిపి నాయకుల ప్రకటనలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మా అమ్మకు వందనం మహిళా శక్తి, నిరుద్యోగ భృతి, ఏడాదికి నాలుగు లక్షల ఉద్యోగాలు లాంటి మోసపూరిత వాగ్దానాలతో తిరిగి తన కుమారుగుడికి అధికారం కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 2019లో కడప జిల్లాలో పదికి పది స్థానాలు దక్కించుకున్న మేము ప్రజలకు మేలు చేసి ఉంటేనే ఓటు వేయమని అడుగుతున్నామని తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాల ద్వారా నేరుగా ఖాతాలలో 2లక్షల 50వేల కోట్లు నగదు జమ చేసిన సంగతి గుర్తుచేశారు. కడప జిల్లా ఎమ్మెల్యేలపై చంద్రబాబు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు పాల్గొన్నారు.

# వ్యాపారుల కోసం ఎమ్మెల్యేతో కలిసి జిల్లా ఎస్పీని కలిసేందుకు సిద్ధం

టిడిపి ఇంచార్జ్ ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త:




రాష్ట్ర ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ జారీ చేసేంత వరకు అయిన సామాన్యులను, వ్యాపారులను తనిఖీల పేరుతో పోలీసులు ఇబ్బంది పెట్టరాదని ఎమ్మెల్యేతో కలిసి ఎస్పీకి విన్నవించేందుకు తాను సిద్ధమని ప్రొద్దుటూరు టిడిపిం ఇంచార్జ్ జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో పోలీసులు ఎన్నికల కోడ్ లేకున్నా వ్యాపారస్థుల వద్దకు వెళ్లి అక్కడికి వచ్చిన జనం వద్ద రసీదులు లేకుండా డబ్బు ఉందని సీజ్ చేయడం వెనుక ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. ఆయనే పట్టిస్తారు, ఆయనే సానుభూతి తెలిపేందుకు వెళ్లి ధర్నా చేయడం విడ్డూరం అన్నారు. నిజంగా వ్యాపారులకు న్యాయం చేయాలని చిత్తశుద్ధి ఉంటే పోలీస్‌స్టేషన్ ఎదురుగా ధర్నా ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు. ఎందుకంటే సంబంధింత సీఐ ప్రతి రోజు ఎమ్మెల్యే దర్శణం చేసుకుంటున్న కారణంగా దుకాణాల దగ్గరే నిరసన తెలపారని విమర్శించారు. 30మద్యం బాటిల్లు పట్టుకుంటే ఎక్సైజ్ స్టేషన్‌కు వెల్లిన ఎమ్మెల్యే కూతురు పెట్టి బంగారు కోసం వెలితే పట్టుకున్న వ్యక్తి పక్షాణ మాట్లాడటానికి పోలీస్‌స్టేషన్‌కు వెల్లారా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే లక్షల లక్షల డబ్బు దానధర్మాలు చేసే ఆయన వాహణాన్ని పోలీసులు ఎందుకు చెక్ చేయరని, డబ్బు కట్టలు కట్టలుగా పెట్టి పంచెప్పుడు ఆ డబ్బు ఎక్కడిది అని పోలీసులు ఎందుకు అడగరో స్పష్టం చేయాలన్నారు. సామాన్యుల డబ్బు పట్టుకుంటారే కానీ ఎమ్మెల్యే డబ్బు పట్టుకోరా అని ప్రశ్నించారు. ఎస్పీ దగ్గరకు వెళ్లి ఈ అనధికార దాడులు ఆపాలని ఫిర్యాదుచేయడానికి ఎమ్మెల్యే వస్తారా మీడియా ద్వారా స్పష్టం చేయాలని కోరారు. వ్యాపారస్థుల పట్ల ఎమ్మెలేకు చిత్తశుద్ధిలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షులు జబీవుల్లా, మాజీ పట్టణాధ్యక్షులు ఈవి సుధాకర్‌రెడ్డి, నాయకులు బాబుల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

# జనరిక్ ఔషద కేంద్రం ప్రారంభం

మైదుకూరు జనవరి 20, ప్రభాత వార్త :



మైదుకూరు పట్టణంలోని జిల్లా సహకార కేంద్ర (డిసిసి) బ్యాంకు సహకారంతో నూతనంగా ఎర్పాటు చెసిన జనరిక్ మందుల దుకాణం,బోలేరో ట్రాన్సుపోర్టు వాహనాన్ని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డిలు జండా ఊపి ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నాభార్డు వారి సౌజన్యంతో ఇక్కడ ఏర్పాటు చెసిన జనరిక్ మందుల షాపు నందు బయట షాపులకన్న తక్కువ దరకు(50శాతం) మందులు దొరుకుతాయన్నారు.ఈ సొసైటి ద్వారా ఇంటింటికి భ్యాంకు పొదుపు ఖాతాలు,అన్ని రకాల వ్యాపార అవసరాలకు కరెంటు మరియు చిన్నపిల్లల పొదుపు ఖాతాలు, ప్రతి రైతుకు పంట రుణములు ఈ భ్యాంకు ద్వార పొందవచ్చునని తెలిపారు.ఈ సొసైటీ జిల్లాలో నెంబరువన్ స్థానంలో ఉందని దీని ద్వారా రైతులకు అత్యధికంగా సేవలు అందిస్తూ అత్యధిక లాభం ఆర్జిస్తుందని తెలిపారు. మీరు కొన్న ప్రతి వస్తూ నేరుగామీ ఇంటి వద్దకు చేర్చుటకు వాహనమును కూడా కోనడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ బ్యాంకులో 14వేల మంది సభ్యులుగా ఉన్నారన్నారు.ఈ బ్యాంకులో ఖాత కలిగిన వారికి 2లక్షల రూపాయల ప్రమాదభీమాతో పాటు ఉచిత డెబిట్ కార్డు అందిస్తామన్నారు. పిల్లలకు కిడ్డీ సేవింగ్ బాక్సు అందించారు.అనంతరము నంద్యాల రోడ్డులోని పాత సంతవద్ద 1 కోటి20లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న 13 కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ భవనాలకు భూమిపూజ చెశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ శెట్టిపల్లె నాగిరెడ్డి,మార్కెట్ యార్డు చైర్మెన్ అన్నపురెడ్డి శ్రీమన్నారాయణరెడ్డి,రాష్ట్ర మల్లెల ఝాన్సీరాణి,మూలె సుధాకర్ రెడ్డి,ఏ.వి.సుబ్బారెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు కిరణ్మయి,ఉటుకూరు రఘురామిరెడ్డి, తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

# ఘనంగా ముగిసిన వీరబల్లి మండల స్థాయి జనసేన క్రికెట్ టోర్నీ

– క్రికెటర్లకు అభినందనలు : జనసేన, టిడిపి

వీరబల్లి, జనవరి 20, ప్రభాత వార్త :




ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సంక్రాంతి పండుగ సందర్భంగా మన ఊరు మన ఆట కార్యక్రమంలో భాగంగా రాజంపేట జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆధ్వర్యంలో వీరబల్లి మండలంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. మండలంలోని దాదాపు 25 జట్లు పాల్గొన్న ఈ టోర్నీలో ఫైనల్‌లో రాయవరం, చిన్నగొల్లపల్లెలు తలపడగా రాయవరం ఫైనల్‌లో ఘన విజయం సాధించి జనసేన పార్టీ క్రికెట్ టోర్నమెంట్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా దినేష్ చేతుల మీదుగా విజేతగా నిలిచిన రాయవరం టీంకు రూ. 30వేలు, జనసేన పార్టీ టోర్నమెంట్ కప్పును అందజేశారు. అలాగే రర్నరప్‌గా నిలిచిన చిన్న గొల్లపల్లి టీంకు రూ. 15వేలు బహుమతిని అందజేశారు. ఫైనల్ మ్యాచ్ టోర్నమెంట్ మొత్తం అద్భుతంగా రాణించిన షేక్. అఫ్రూజ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, మ్యాన్ ఆప్ ది సిరీస్‌గా ఎన్నిక చేసి ట్రోఫీ బహుమతిని అందజేశారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన ఆర్గనైజర్స్ ఆర్. హరి, ఏ.అర్జున, వి. వెంకటరమణ, ఎల్. రవీంద్ర, ఆర్. వెంకటేష్‌ను ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా అతికారి దినేష్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి యువత పాత్ర చాలా ముఖ్యమన్నారు. రాజంపేట నియోజకవర్గంలో యువతను గుర్తించి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు.కార్యక్రమంలో వీరబల్లి మండలం జనసేన నాయకులు గుగ్గిళ్ల నాగార్జున, జిగిలి ఓబులేసు, సుధారాణి, రూప, గణపతి, విజయభాస్కర్, శ్రీరాములయ్య, డాక్టర్ వెంకయ్య, రమణ, అలీకుమార్ పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీవారికి విశేష పూజలు

బద్వేలు రూరల్, జనవరి20(ప్రభాతవార్త ):



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయస్వామి దేవాలయంలో శనివారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆద్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతోపాటు పలురకాల విశేషపూజలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా కందుకూరి పీరయ్య ,కొణతాలపల్లె శ్రీనివాసులు, లక్ష్మినారాయణరెడ్డి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

# సంపద సృష్టించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

టీడీపీ నాయకులు పెద్దిరెడ్డి చెన్న క్రిష్ణారెడ్డి

బద్వేలు రూరల్, జనవరి20(ప్రభాతవార్త ):



సంపద సృష్టించాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీనాయకులు పెద్దిరెడ్డి చెన్న క్రిష్ణారెడ్డి , బోవిళ్ల యానాదిరెడ్డి, గాజులపల్లె శంకర్‌రెడ్డి, అరవ శ్రీనివాసుల రెడ్డి, నాగం లక్ష్మిరెడ్డి, సుబ్బరాయుడు, మునెయ్యలు అన్నారు.శనివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి ఆదేశాల మేరకు బాబు ష్యూరిటి- భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా మూడవ రోజు సిద్దవటం రోడ్డు గాంధీనగర్ 2,3,4 వీధులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావాలని రాబోయే ఎన్నికలలో చంద్రబాబును ప్రజలందరూ ఆశీర్వదించాలన్నారు. గత టీడీపీ పాలనలో ప్రజాసంక్షేమం దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మెరుగైన పాలన అందించేలా చంద్రబాబు పాలన జరిగిందన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# టిడిపి కండువ కప్పుకున్న మార్కెట్ మాజీ చైర్మెన్

మైదుకూరు జనవరి 20,ప్రభాత వార్త :



మైదుకూరు మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ బి.యన్.శ్రీనివాసులుకు టిటిడి మాజీ చైర్మెన్ మైదుకూరు టిడిపి ఇన్చార్జీ పుట్టా సుధాకర్ యాదవ్ కండువ కప్పి పార్టీలో చేర్చుకున్నారు.శ్రీనివాసులుతో పాటు ఆయన అనుచరవర్గంతో పార్టిలో చెరారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ నియోజకవర్గం గానీ మునిసిపాలిటికానీ అభివృద్ధి చందాలంటె అది సుధాకర్ యాదవ్ తోనే సాధ్యమని నమ్మి పార్టీలో చెరుతున్నట్లు తెలిపారు. అలాగె మైదుకూరులో డ్రైనేజీ,త్రాగునీరు చాలా అవసరమని 40సంవత్సరాలు ఉపయోగపడె విధంగా చెస్తానని మాటా ఇచ్చాడని నేను పార్టీలొ చేరుతున్నానే తప్ప ఏలాంటి లాభాపేక్షను ఆశించికాదన్నారు.నేను మార్కెట్ యార్డు చైర్మెన్‌గా ఉండి ప్రజలకు ఏమి చేయలేక పోయానని అన్నారు,సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ 24లో వచ్చెది తెలుగుదేశం ప్రభుత్వమేనని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటె మునిసిపాలిటీని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు.బి.యన్, శ్రీనివాసులు వారి అనుచరవర్గం పార్టీలో చేరడం చాల సంతోషంగా ఉందన్నారు, మీకు అన్ని విధాల అండగా ఉంటానని,పార్టీని నమ్ముకుని కష్ట పడ్డ ఏవ్వరిని వదులుకోనన్నారు.కార్యక్రమంలో బి.యన్ శ్రీనుతో పాటు సుబ్బరాయుడు, శ్రీనివాసులు, రాముడు,పుల్లయ్య,మాధవ వారి అనుచర వర్గం దాదాపు 100కుటుంబాల పైన టిడిపిలో చేరారు.పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,జనసేన ఇంచార్జీ పందిటి మాల్లోత్ర, కందనూరు గోపి,కటారి క్రిష్ణ,పాల మాబు,ధనపాల రవి, క్రిష్ణ మూర్తి,గుండంరాజు సుబ్బయ్య,సుధాకర్ రెడ్డి, రామచంద్రనాయుడు, తదితర నేతలు కార్యకర్తలు పాల్గోన్నారు.

# పేదల ఆకలి తీర్చడంలోనే తనకు ఆత్మసంతృప్తి

సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లా రాజగోపాల్

ప్రొద్దుటూరు, జనవరి 20, ప్రభాతవార్త:



పేద ప్రజల ఆకలి తీర్చడంలోనే తనకు ఆత్మసంతృప్తి కలుగుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవాకమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమంలో భాగంగా స్థానిక పాతబస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలతో పేద ప్రజలకు ఆకలి తీరుస్తున్నానన్న ఆత్మ సంతృప్తి తనకు కలిగిందని తెలిపారు. శనివారం 800మందికి రుచికరమైన భోజనం ఏర్పాటుచేయడం సంతోషం కలిగిస్తోందన్నారు. ప్రొద్దుటూరు ప్రజలకే కాకుండా చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలకు కూడ అన్నదాన కార్యక్రమం ప్రయోజనకరంగా ఉందన్నారు. తన తండ్రి చల్లా రామయ్య ఆశయాలకు అనుగుణంగా అమ్మవారి ఆశీస్సులతో తన శక్తి ఉన్నంతమేరకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతానని అందుకు తగిన శక్తి, సామర్థ్యాలను భగవంతుడు తనకి అందించాలని ఆకాంక్షించారుకార్యక్రమంలో చల్లా రవిశంకర్‌యాదవ్, సీతంపల్లె రమణ, బోడె ప్రసాద్, జయచంద్ర, నల్లం రవిశంకర్, ఏసునాధరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బంధీగా కులగణన సర్వే చేపట్టాలి

– సీపీఓ కృష్ణానాయక్

గాలివీడు, జనవరి 20(ప్రభాతవార్త):



మండలంలో కులగణన సర్వే పకడ్బంధీగా చేపట్టాలని అన్నమయ్య జిల్లా చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్(సీపీఓ) కృష్ణానాయక్ తెలిపారు. శనివారం గాలివీడు-2 గ్రామ సచివాలయం పరిధిలోని చిలకలూరిపేటలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు చేస్తున్న కులగణన సర్వేను ఆయన పరిశీలించారు. డేటా ఎంట్రీ సమయంలో తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జనవరి 28 కల్లా కులగణన సర్వే క్షేత్రస్థాయిలో పూర్తి చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, ఏఓ జాబీర్‌అహ్మద్, పంచాయతీ కార్యదర్శి రాధికారెడ్డి,వాలంటీర్ అనిత పాల్గొన్నారు.

ANDHRA PRADESH INDUSTRIAL INFRASTRUCTURE CORPORATION LIMITED
APIIC The Future is Here
(An undertaking of A.P. Govt )
Office of the ZONAL MANAGER: INDUSTRIAL ESTATE: KADAPA -516 004

'e' Procurement Notice

Tender Notice Nos: 05/ZM/APIIC/KDP/2023-24/ Dt:20.01.2024
Zonal Manager, APIIC Limited, Kadapa invites bids for the following works:
T.N.No. 05 : Ca rgo Terminal under GCT Policy at Kopparthy with serving station as Krishnapura m in YSR Kadapa District, Andhra Pradesh.Sub work: Stacking a nd Painting of Rails for Railway Siding, Koppa rthy, Y.S.R. District for ECV:Rs.16,04,457
Bid download start date : 20.01.2024 10:00 AM
Last date for submission of bids : 29.01.2024 10:30 AM
The details of tender notice and bid documents can be downloaded from website www.apeprocurement.gov .in.

Sd/- ZONAL MANAGER (ENGG)
APIIC LTD : KADAPA